ప్రజాశక్తి
కృష్ణా
సోమవారం
జనవరి - 1
2018
పేజీలు 12


న్యూఇయర్ సందర్భంగా విజయవాడలోని ఓ దుకాణంలో స్వీట్లు విక్రయిస్తున్న వ్యాపారి

సేవాతత్వాన్ని అలవర్చుకోవాలి

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి- ఉంగుటూరు

ప్రతిఒక్కరూ సేవాతత్వాన్ని అలవర్చుకోవాలని భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఉంగుటూరుకు చెందిన రాధికరాయుడు స్పెషాలిటీ హస్పిటల్ వారి సౌజన్యంతో చెవుడు, మూగ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల అంగ వైకల్యాన్ని చిన్నతనంలోనే గమనించి వైద్యం చేయిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. పిల్లలకు

మిగతా 4లో


మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

ఆత్మగౌరవదీక్ష ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

3లో..

లక్ష్యం దిశగా అడుగు లేద్దాం

7లో..


భీమవరం వెళ్లేందుకు గన్నవరం విమానాశ్రయంలో దిగిన
సిని నటి కామ్నా జెత్మలానికి స్వాగతం పలుకుతున్న పుట్టగుంట సతీష్

తెలుగు ప్రేక్షకులు ఆదరించారు

3లో..


అహ్మద్ పటేల్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

ఉపాధ్యాయవృత్తి గౌరవప్రదమైంది

జగ్గయ్యపేట రూరల్ : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవ ప్రదమైనదని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని చిల్లకల్లు కొఠారు కాలేజి నందు ఆదివారం జగ్గయ్యపేట కాకాని నగర్ పాఠశాల హెచ్‌ఎం షేక్ ఫకీర్ అహమ్మద్ పదవీ విరమణ కార్యక్రమం, ఎంఇఓ రవీందర్ నాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొడ్డు నాగేశ్వరరావు, సామినేని ఉదయభాను మాట్లాడుతూ పఖీర్ అహ్మద్ 39 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సేవలో ఉన్నారని, అనేక మంది బావి భారత పౌరులను తీర్చిదిద్దారని, ఆయన సేవలు అమోఘమని తెలిపారు. అనంతరం ఫకీర్ అహమ్మద్ దంపతులకు పుష్పగుచ్ఛాలు,ఫ్యాన్లతో సన్మానించారు. ఎంపిపి తాళ్లూరి పార్వతీ, ఎంపిడిఓ ఎస్‌వి ప్రసాద్, సూపరిన్‌టెండెంట్ రాజు, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


ధర్మకర్తల మండలి సమావేశంలో మాట్లాడుతున్న రఘునాథ్

8 నుంచి రంగుల మహోత్సవం

పెనుగంచిప్రోలు: 8వ తేదీన నిర్వహించనున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆలయ సంయుక్త కమిషనర్ ఎం రఘునాథ్, ఛైర్మన్ కర్ల వెంకటనారాయణలు పేర్కొన్నారు. స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం దర్మకర్తల మండలి సమావేశం ఆదివారం ఛైర్మన్ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం, పెద్దతిరునాళ్ళు, అమ్మవారి కళ్యాణ మహోత్సవం చిన తిరునాళ్ల మహోత్సవాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి సమావేశంలో చర్చించి తీర్మానం చేశారు. పెదతిరునాళ్లకు సంబంధించి రూ.40లక్షలు, చిన తిరునాళ్ళకు సంబంధించి రూ.30లక్షల వ్యయంతో వివిధ నిర్మాణాలు చేపట్టేందుకు ధర్మకర్తల మండలి తీర్మానం చేశారు. అలాగే ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు తీసుకోవలసిన మౌలిక సదుపాయాలు వంటి అంశాలు క్షుణ్ణంగా సమావేశంలో చర్చించి తీర్మానం చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ మేడా గోపాలరావు, డిఇ రమ, ధర్మకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

జగ్గయ్యపేట రూరల్ : ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా 13వ రోజు ఆదివారం చెంబు చచ్చింది ఆత్మగౌరవ పెరిగింది అనే నినాదంతో మండలంలోని అన్ని గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. చిల్లకల్లు గ్రామంలో ఎంపిడిఓ ఎస్‌వి ప్రసాద్ గ్రామ కార్యదర్శి కె.వి.సుబ్బారావు, సామినేని విశ్వనాధం, సంపతి హుస్సేన్, తాల్లూరి వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గౌరవరం గ్రామంలో గ్రామ కార్యదర్శి మాధవీ, గ్రామ సర్పంచ్ గోవా రామకృష్ణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు.

శిథిలావస్థలో పాలేరు బ్రిడ్జి

జగ్గయ్యపేట రూరల్ : మండలంలోని జగ్గయ్యపేట, కె. ఆగ్రహారం గ్రామాల మధ్య గల పాలేరు బ్రిడ్జి శిథిలావస్థలో ఉంది. బ్రిటిష్ కాలం నాటి ఈ బ్రిడ్జి ప్రస్తుతం ఉన్న రోడ్డుకు కిందకు ఉంది. బ్రిడ్జికి ఇరువైపులా గల రోలింగ్ కొంత మేర ధ్వంసమైంది. ఈ బ్రిడ్జి నుండి కెసిపి, అల్ట్రాటెక్, జువారి వంటి సిమెంటు కర్మాగారాలతో పాటు రాకెమ్ ఫ్యాక్టరీ, మైలాన్ వంటి కెమికల్ కర్మగారాలు మండలంలోని ముక్త్యాల, బూదవాడ, తెలంగాణా రాష్ట్రానికి వెళ్లాలంటే ఈ బ్రిడ్జి నుండే నిత్యం వేలాది వాహనాలు వెళు తుంటాయి. బ్రిడ్జి శిథిలావస్థలో ఉండటంతో ఎప్పుడు ఏ


శిథిలావస్థలో పాలేరు బ్రిడ్జి

ప్రమాదాలు జరుగుతాయోనని ప్రయాణీకులు, వాహనదారులు భయంతో ఈ బ్రిడ్జి పై నుండి వెళ్లాల్సి

ప్రమాదకరంగా మూల మలుపులు

వస్తోంది. బ్రిడ్జికి ఇరువైపులా మూల మలుపులు ప్రమాదకరంగా ఉండటంతో ఈ మూల మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారి తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ బ్రిడ్జి పునఃనిర్మించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులను కోరినప్పటికీ బ్రిడ్జిలు నిర్మించిన దాఖలాలు లేవు. గతంలో ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సైతం పై అధికారులకు పంపించారు.కాని ఈ బ్రిడ్జిని పునఃనిర్మించిన దాఖలాలు లేవు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శిథిలావస్థలో గల ఈ బ్రిడ్జిని పునఃనిర్మించాలని కోరుతున్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు


మాట్లాడుతున్న ముల్లంగి రామకృష్ణారెడ్డి

జగ్గయ్యపేట రూరల్: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలకు విజయవాడలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్ బి.రామాంజనేయులు సమక్షంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఇటీవల విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా 13 జిల్లాల సర్పంచుల సంఘాల నాయకులు, శ్రీ కాళహస్తి, బాపట్ల, సామర్ల కోట శిక్షణా కేంద్రాల నుండి అధికారులు సైతం పాల్గొనున్నారని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులు గురించి సమావేశంలో చర్చించామన్నారు. గ్రామాల్లో ఇంటి పనులతో పాటు ఇతర పన్నులు, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చే నిధులు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ఏడు స్టార్స్‌ను నిర్మించామన్నారు. వాటిలో సివిల్ సరాఫరా, సురక్షిత తాగునీరు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, హరిత గ్రామాలు, సహజ వనరుల యాజమాన్యం ప్రతి కుటుంబానికి నెలకు 10 వేల రూపాయలు ఆదాయం వచ్చేటట్లు గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేయాలని తెలిపారు.

అన్నదానానికి విరాళాలు

పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన కోడేపల్లి రాజారావు రూ.16,116 వేలు, కొణకంచి గ్రామానికి చెందిన కామినేని కోటేశ్వరరావు రూ.10,120వేలు విరాళాన్ని ఆదివారం ఆలయ సంయుక్త కమిషనర్ ఎం రఘునాథ్, ఛైర్మన్ కర్ల వెంకట నారాయణలకు అంద చేశా రు. దాతలకు అమ్మవారి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసా దాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కొణకంచి సర్పం చ్ కాసాని శ్రీనివాసరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎంఆర్‌ఓ, సిఐ కమిషనర్

రహదారుల అభివృద్ధికి కృషి

వత్సవాయి : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ కార్పోరేషన్ ఛైర్మన్ కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని లింగాల గ్రామంలో కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారులను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ముందుగా ఎంఎల్‌సి టిడి జనార్ధన్ తండ్రి తొండపు రాధాకృష్ణమూర్తి, 2వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాధాకృష్ణమూర్తి సేవలు మరవలేనివి అని చిల్లకల్లు సమితి సభ్యులుగా చేశారని ఆయన గ్రామం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఆయన కుమారుడు ఎంఎల్‌సిగా ఉన్నత స్థానాల్లో ఉండటం గర్వించదగ్గ విషయం అని అన్నారు. ప్రజా సేవ చేసిన వారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఎంఎల్‌సి టిడి జనార్ధన్ తమ్ముడు తొండపు రవి కూడా సోసైటీ అధ్యక్షులుగా పని చేస్తూ అకాల మృతి చెందటం చాలా విచారకరమని అన్నారు.


రోడ్డు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

ఎఎంజి స్వచ్ఛంధ సేవా సంస్థ 8.50 లక్షలు విద్యార్ధులకు స్కాలర్ షిప్పులు పంపిణి చేశారు. క్రికెట్ కిట్లు, రేషన్ కార్డులు, చెవిటి మిషన్లు పంపిణి చేశారు. రక్షిత మంచినీటి పథకం కూడా ప్రారంభించారు. ఎంఎల్‌సి టిడి జనార్ధన్, ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, కట్టా నరసయ్య, రాధాకృష్ణమూర్తి, ఎఎంసి ఛైర్మన్ మల్లెల గాంధీ, రామారావు, శ్రీనివాసరావు, బాలకృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించిన ప్రభుత్వం: సామినేని

జగ్గయ్యపేట : మూడున్నరేళ్ల తెలుగుదేశం పాలన అంతా ప్రజలను మోసగించటంతోనే సరిపోయిందని మాజీ ప్రభుత్వ విప్, ప్రస్తుత వైసిపి కాంగ్రెస్ విజయవాడ పార్లమెంటరి అధ్యక్షులు సామినేని ఉదయభాను విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా పెద్ద నోట్ల రద్దు జిఎస్‌టి లాంటి చర్యలు చేపట్టి మధ్య తరగతి సామాన్యుల జీవన ప్రమాణాలు దెబ్బతినేటట్టు చేసిందని ఆయన విమర్శించారు. కేంద్రానికి వంత పాడుతూ తెలుగుదేశం రాష్ట్రాన్ని అభివృద్ధిలో తిరోగమనం పట్టించిందని రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబానికి మేలు జరిగిన దాఖలాలు లేవని పౌర సరాఫరాల వ్యవస్థను నిర్వీర్యం చేశారని, విలేజ్ మాల్స్ పేరుతో రిలయన్స్ లాంటి సంస్థలకు లాభం చేకూర్చే విధంగా చిల్లర వ్యాపారాన్ని దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఎన్నికలు హామీలు అయినా నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన రద్ది లాంటి చర్యలు వాయిదా వేస్తూ


సామినేని ఉదయభాను

పోలవరం పేరుతో కేంద్ర ప్రభుత్వం నిధులు రాబట్టడంలో, అవినీతి చర్యలు వల్ల భంగపాటుకు గురై,ప్రభుత్వం డోలాయమానంలో పడిందని, బందరు పోర్టు కాలనీ ఏనాడో విస్మరించిందని, గిట్టుబాటు ధరల కోసం ఉద్యమించిన రైతులపై ఉక్కుపాదం మోపుతుందని, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు వ్యతిరేకంగా ప్రభుత్వం పని చేస్తూ పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుందని, ఉదయభాను వివరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తాము ధర్నాలు, ఆందోళనలుచేస్తుంటే ఏకపక్షంగా నిర్భంధ కాండలకు అరెస్టులకు పూనుకుంటుందని, కులాల మధ్య సామాజిక తరగతుల మధ్య చిచ్చు పెట్టే విధంగా రిజర్వేషన్ల తంతును నిర్వహిస్తుందని, మహిళల డ్వాక్రా మాఫీ, రైతు రుణ మాఫీ పేరిట ప్రచార అర్భాటం తప్ప ఆయా తరగతులకు వారికి ఒరగతీసింది ఏమి లేదని, వినాశకారే విపరీత బుద్ధిహీ అన్నట్టు తెలుగుదేశం ప్రభుత్వం పతనం అంచునా ప్రయాణం చేస్తుందని, త్వరలో టిడిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని ఉదయభాను అన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

జగ్గయ్యపేట రూరల్ : నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తున్న జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దారు నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, జయకుమార్, ట్రైనీ ఎస్‌ఐలు రంగనాథ్ పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన వేడుకలను నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేశారు. వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఐక్యమత్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. సమన్వయంతో పని చేయటం ద్వారా మంచి అభివృద్ధిసాధించుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వ అధికారులు చేస్తున్న కార్యక్రమాలు విలేకర్ల సహరించాలన్నారు. జాతీయ కౌన్సెల్ సభ్యులు ముత్యాల సైదేశ్వరరావు, పాత్రికేయులు ఆచార్యులు, వై.శ్రీనివాసరావు, కె.గురవయ్య, అల్లి కిషోర్, రవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యలమంచిలి జన్మదినవేడుకలు


ఫ్లోరు లీడరు రాఘవా బర్తడే వేడుకలు

జగ్గయ్యపేట : మున్సిపల్ టిడిపి ఫ్లోరు లీడరు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు యలమంచిలి రాఘవేంద్రరావు బర్త్‌డే వేడుకలను టిడిపి శ్రేణులు ఆదివారం ఆయన కార్యాలయం వద్ద నిర్వహించారు. ఎంఎల్‌ఎ శ్రీరాం రాజ గోపాల్ సోదరుడు శ్రీరాం సాయి బర్త్‌డే కేక్‌ను రాఘవాకు తినిపించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చారుగుండ్ల కొండ, కొరకూటి సైదులు, పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కటికల అనిల్, మైనార్టీ సెల్ నాయకులు అధ్యక్షులు షేక్ సత్తార్, అబీబ్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దొంగనోట్ల చలామణి మోసగాళ్లు అరెస్టు



మోసం చేసే విధానాన్ని వివరిస్తున్న నిందితులు

నూజివీడు: తెలుగు రాష్ట్రాల్లో పలు మోసాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను డిఎస్పీ ఆదేశాల మేరకు ముసునూరు పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే... ఒకటికి మూడు రెట్లు దొంగనోట్లు ఇస్తామని నమ్మించి అమాయకుల వద్ద అసలు నోట్లు తీసుకుని ఉడాయించిన నిందితులను నూజివీడు డిఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు ఆదివారం నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ప్రవేశపెట్టారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం వేంసూరు పరిసర ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి అమాయకులను, అత్యాశపరులను ఒకటికి మూడు రెట్లు దొంగ నోట్లు ఇస్తామని గత కొంత కాలంగా నమ్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముసునూరు మండలం చిల్లబోయినపల్లికి చెందిన భీమడోలు ప్రకాశం అనే అతని వద్ద జూపూడి ఏసురత్నం, షేక్.గుంషావలీ, రామిశెట్టి నరేష్, షేక్.నాగుల్ మీరాలు సుమారు రెండు నెలల క్రితం నమ్మించి రూ.6 లక్షల 33 వేలు తీసుకుని ఎటువంటి నకిలీ నోట్లు ఇవ్వకుండా మోసగించారు. అయితే నిందితులు ఎపి 20 టిబి 4685 గల ఆటోలో చెక్కపల్లి లోపూడి వెళ్తున్నట్లు ముసునూరు ఎస్ఐ శ్రీమన్నారాయణకు సమాచారం అందింది. దీంతో ఆదివారం ఎస్ఐ తన సిబ్బందితో నిందితులను అరెస్టు చేశారు. అనంతరం డిఎస్పీ వద్ద నిందితులను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టారు. అయితే జూపూడి ఏసురత్నం వి.ఎం.బంజర్, సత్తుపల్లి, కోదాడ, తిరువూరు, వేంసూరు పోలీస్ స్టేషన్‌లో ఒక్కొక్క కేసు ఉండగా షేక్.గుంషావలీకి ఖమ్మం జిల్లాలో 11 కేసులు, విజయవాడలో ఒక కేసు ఉన్నాయి. షేక్.నాగుల్ మీరాకు ఖమ్మం జిల్లాలో ఒక కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

జూదరుల అరెస్ట్

జి.కొండూరు : మండలంలోని తెల్లదేవ రాపాడు, పినపాక గ్రామాలలో రహస్యంగా నిర్వహిస్తున్న కొడి పందేల శిబిరంపై ఎస్ఐ డి.రాజేష్ సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు. తెల్లదేవరపాడులో పది మందిని పందెపు రాయళ్లను అదుపులోకి తీసుకొని వారి నుండి కోడిపుంజును, రూ.2,750 నగదును స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. పినపాకలో ఎనిమిది మంది పందెపు రాయళ్లను అదుపులోకి తీసుకని వారి నుండి కోడిపుంజును, రూ.2,565 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జూదగాళ్లను కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నందిగామ: 65వ నెంబర్ జాతీయ రహదారిపై నందిగామ శివారు అనాసాగరం క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాడపడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. విజయవాడకు చెందిన బోరంగ ధవళేశ్వరావు మోటారు బైకుపై విజయవాడ నుండి హైదరాబాదు వెళుతుండగా అనాసాగరం క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ధవళేశ్వరావు తీవ్రంగా గాయపడగా వెంటనే విజయవాడ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

వరి గడ్డి వామి దగ్ధం

నందిగామ : మండలంలోని హనుమంతుపాలెం గ్రామంలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు వరి గడ్డి వామిని దగ్ధం చేశారు. ఎస్‌సి కాలనీకి చెందిన నెమలి వీరయ్య చెందిన వరిగడ్డి వాముపై నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధం అయింది. ఈ ప్రమాదంలో సుమారు 50 వేలు ఆస్థి నష్టం సంభవించింది. అగ్నిమాపక శాఖ అధికారులు రంగంలోకి దిగి మంటలను ఆర్పి వేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

చీరలు పంపిణీ

నందిగామ: రానున్న నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎబిసి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని చందాపురం గ్రామంలో 300ల మందికి ఆదివారం ట్రస్ట్ అధ్యక్షులు చిరుమామిళ్ల అశోక్‌బాబుతో కలసి చీరలు పంపిణీ చేశారు. జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ గతేడాది చేదు, తీపి జ్ఞాపకాలను మరిచి పోయి రానున్న నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ నూతననోత్సహంతో ముందుకు సాగాలన్నారు. ట్రస్ట్ ఆద్వ ర్యంలో అశోక్‌బాబు చీరలు పంపిణీ చేయటం హర్షణీ యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు చిరుమామిళ్ల అశోక్‌బాబు, జడ్‌పిటీసీ సభ్యురాలు కోవెలమూడి ప్రమీళారాణి, వైకాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవెలమూడి వెంకటనారాయణ, పట్టణ, మండల కన్వీనర్‌లు కత్తురోజు శ్రీనివాసాచారి, నెలకుదిటి శివనాగేశ్వ రావు, జిల్లా కార్యదర్శి మంగునూరు కొండారెడ్డి, ఫ్లోర్ లీడర్ మహ్మద్ మస్తాన్, చిరుమామిళ్ల బుజంగరావు, సర్పంచ్ గుమ్మ సుశీల, ఎంపిటీసీ యద్దనపూడి వెంకట్రావమ్మ, కొండా కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి-జి.కొండూరు




రూతమ్మ మృతదేహాన్ని సందర్శిస్తున్న జోగి రమేష్



రూతమ్మ (ఫైల్)

ఈనెల 30వ తేదీన మైలవరం శివారు దర్గా వద్ద జరిగిన కారు ఆటోను ఢీకొట్టిన సంఘటనలో మందా రూతమ్మ(40) విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని పోస్టు మార్టం అనంతరం ఆదివారం జి.కొండూరు మండలం శివారు శేగిరెడ్డిపాడుకు తీసుకొచ్చి దహన సంస్కారాలు చేశారు. బూబురావు, రూతమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో కూతురు రాజేశ్వరీ కూడా మృతిచెందిన విషయం విధితమే. ఒకే కుటుంబంలో తల్లీ కూతురు మరణించడం పట్ల బంధువులు, కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. గ్రామంలో విషాధచాయిలు అలుముకున్నాయి. వైసిపి అధికార ప్రతినిధి రమేస్, ఎంపిపి వేములకొండ తిరుపతిరా వు, మండల కన్వీనర్ మందా జక్రధరరావు ఆదివారం రూతమ్మ భౌతికగాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



మాఊరి సినిమా

మచిలీపట్నం
బృందావన్ : సప్తగిరి
శ్రీ వెంకటేశ్వర : జ్యూమంజి
శ్రీ రామ్‌శాంతి : జవాన్
శ్రీ రామరాజు : హలో
సిరిక్రిష్ణ : ఒక్క క్షణం
సిరివెంకట్ : ఎంసిఎ
శ్రీ వినాయక్ : 2 కంట్రీస్
రేవతి : మళ్లీ రావా
మినీ రేవతి : జాలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
శ్రీనటరాజ్ : ప్రోజెక్ట్

గుడివాడ
బొమ్మరిల్లు : సప్తగిరి ఎల్‌ఎల్‌బి
మినీ బొమ్మరిల్లు : మళ్లీ రావా
శ్రీలక్ష్మి : జస్టిస్ లీగ్
భాస్కర్ 70 ఎంఎం : ఎంసిఎ
భాస్కర్ 35 ఎంఎం : ఎంసిఎ
శ్రీరామ్ : ప్రేమిక
శ్రీ బ్రహ్మ : బాలకృష్ణుడు
సింధూర జీ3 : ఎంసిఎ
బాలాజీ : ఆక్సిజన్

నూజివీడు
ద్వారకా ఏసి : ఎంసిఎ
తిరుమల ఏసి : హలో
సత్యనారాయణ : ఇఈ
మినీ సత్యనారాయణ: రాజా ది గ్రేట్

ఆగిరిపల్లి
అను డీలక్స్ : ఎంసిఎ

విసన్నపేట
శ్రీనివాస : హలో
వెంకటేశ్వర : ఎంసిఎ
శ్రీరామ్ : ------

తిరువూరు
వెంకట్రామా : ఎంసిఎ
శ్రీకృష్ణా : సప్తగిరి ఎల్‌ఎల్‌బి
వెంకటేశ్వర : హలో
న్యూప్యాలెస్ : లలిత

నందిగామ
శ్రీ లక్ష్మిప్రసన్న : ------
విజయటాకీస్ : ఆక్సిజన్
మయూరి : సీత

జగ్గయ్యపేట
కమల : లక్కి
నటరాజ్ : టెన్
సాయికృప : మళ్లీరా..

చల్లపల్లి
సాగర్ : -------
కోమలా : హలో
కమల్ : ఎంసిఎ
శ్రీలక్ష్మి : వానవిల్లు

రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమాటో	10	బీన్స్	34
వంకాయ	17	కాప్సికం	42
బెండ	26	చింత	24
పచ్చిమిర్చి	16	గుమ్మడి	15
కాకర	18	బూడిదగుమ్మడి	15
బీర	24	ఉసిరి	36
క్యారెట్	35	గోంగూర	50
దొండ	14	చిలగడదుంప	20
బంగాళదుంప	12	పెండలం	20
ఉల్లి	38	బొప్పాయి	22
గోరుచిక్కుళ్లు	20	వేరుశనగ	60
దోస	18	కొత్తిమీర	5
పెద్దసార	8	పుదీనా	2
చిక్కుళ్లు	30	మామిడి	20
చామదుంప	33	అరటి	5
అల్లం	36	క్యాలీఫ్లవర్	10
వెల్లుల్లి	52	క్యాబేజీ	12
కంద	24	మునగ	10
బీట్రూట్	23	ఆకుకూరలు	1.50
కీరదోస	12	నిమ్మ	12




కోడి మాంసం ధరలు

రకం	ధర
హోల్‌సేల్	రూ.95
విత్ స్కిన్	రూ.150
స్కిన్ లెస్	రూ.160




కోడి గుడ్ల ధరలు

విజయవాడ	రూ. 3.51
హైదరాబాద్	రూ. 3.45
ప.గోదావరి	రూ. 3.51
తూ.గోదావరి	రూ. 3.51
విశాఖ	రూ. 3.60
చిత్తూరు	రూ 3.63
చెన్నై	రూ. 3.70
నామకల్	రూ 3.65



బులియన్ మార్కెట్



24 క్యారెట్లు : 2,986(గ్రాము) : 29,860 (10గ్రా)

22 క్యారెట్లు : 2,798 (గ్రాము) : 27,980 (10గ్రా)

వెండి : 39.27(గ్రాము) : 39,270 (కిలో)

అగ్ని బాధితులకు సాయం

ముసునూరు: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి పూరిళ్లు దగ్ధమైన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని కాట్రేనీపాడు గ్రామానికి చెందిన చిలకంటి రాజా తాటికిల్లు ఆదివారం ఉదయం విద్యుత్ షార్టు సర్క్యూట్ అవటంతో ఒక్క సరిగా మంటలు ఎగిసిపడి ఇంట్లోని వస్తు వులు, నగదు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న అట్లూరి రమేష్ చారిట్రబుల్ ట్రస్టు అధినేత అట్లూరి రమేష్ తమ ట్రస్టు ద్వారా 5వేల రూపాయల నగదు, వంట పాత్రలు ,వస్త్రాలు అందచేశారు. జడ్పటిసి చిలుకూరి వెంకటేశ్వ రరావు, ఎంపిపి మల్లిపెద్ధి విజయ మదుసూధనరావులు పాల్గొన్నారు.

పరామర్శించిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు : విషయం తెలుసుకున్న నూజివీడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్‌టిఆర్ భరోసా గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జన్మభూమి విజయవంతం చేయాలి

నందిగామ: జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమా లను జయప్రదం చేయాలని స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. పట్టణ పరిదిలోని హనుమంతు పాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల సాంబశివరావు, యడ్లపల్లి వెంకటేశ్వరావు, గాడిపర్తి కోటేశ్వరావు, బెల్లంకొడ శ్రీనివాసరావు, గాడిపర్తి నాగేశ్వరావులను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నగరపంచాయితీ చైర్‌పర్సన్ వైవి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు(బుజ్జి)ల ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ముందుగా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు, దేవినేని వెంకటరమణల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు.

పాత సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలికే పేరుతో మద్యం సేవించి చిందులేస్తే సహించేది లేదని నందిగామ సిఐ పివి రమణ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రంలో 2017 సంవత్సరానికి ముగింపు సందర్భంగా, నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనే వారికి ఇబ్బందులు కలగకుండా పోలీస్ వారు ముందస్తు చర్యలను తీసుకున్నారు.

షటిల్ టోర్నమెంటు ప్రారంభం

జగ్గయ్యపేట:ఎన్ఎస్‌పి కాలనీలో ఫ్రెండ్స్ రిక్రియేషన్ ఆధ్వర్యంలో భూపతి కప్ కోసం నిర్వహిస్తున్న పట్టణ ఇన్విటేషన్ షటిల్ టోర్నమెంట్‌ను ఎస్ఐ శ్రీహరి ఆదివారం ప్రారంభించారు. ఫ్రెండ్స్ రిక్రియేషన్ ఆరేపల్లి వెంకటేశ్వర్లుతో కలిసి ఎస్ఐ టోర్నమెంట్‌లో పాల్గొని ఆటగాళ్లకు స్ఫూర్తినిచ్చాడు. పది టీములు పాల్గొనే ఈ పోటీలో భూపతి ట్రాన్స్‌పోర్ట్ వారు కప్పుని, బహుమతిని విజేతలకు అందచేశారు. హోమియో డాక్టర్ కనక లింగేశ్వరరావు, కామినేని రమేష్, ఆర్టిసి నారాయణ, భూపతి ట్రాన్స్‌పోర్ట్ అధినేతలు రాంబాబు, హరి, క్రీడాకారులు ప్రకాష్, హనుమంతరావు, రమేష్, టీచర్ సాగర్, శ్రీనివాసరావు, నాగయ్య, సీతారాములు, అబీక్, కనకారావు పాల్గొన్నారు.

ఘనంగా హ్యాపీసండే

జగ్గయ్యపేట:హ్యాపీసండే కార్యక్రమం ఆదివారం ఇంటూరి సూరయ్య బైపాస్ రోడ్డులో బుద్ధ విగ్రహం వద్ద ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జయరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్‌లు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అందరిని ఉత్సాహపరిచారు. తహశీల్దారు సిహెచ్ చంద్రశేఖరరావు, స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడరు యలమంచిలి రాఘవేంద్రరావు, కౌన్సిలర్ చారుగుండ్లకొండ, మారేపల్లి శౌరి, నీలం నరసింహారావు, ఎస్ఐ శ్రీహరి, ఎన్‌జిఓ కర్లపాటి శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హ్యాపి సండే కార్యక్రమంలో పాల్గొన్నారు. డాన్స్‌లు, కేరింతలు, కోలాట నృత్యాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హంగామా సృష్టించారు. ఆద్యంతం నయనందనకరంగా నైతికంగా పోగ్రామ్ జగ్గయ్యపేటలో కొనసాగింది.

టిడిపి క్యాలెండరు ఆవిష్కరణ

జగ్గయ్యపేట : శ్రీరాం సాయి యువసేన ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాలెండరును ఎమ్మెల్సీ తొండెపు దశరథ జనార్ధన్, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్‌లతో కలిసి ఆవిష్కరించారు. యార్డు చైర్మన్ మల్లెల గాంధీ, సీనియర్ టిడిపి నాయకులు తొండపు జగన్‌మోహన్‌రావు, వత్సవాయి పార్టీ అధ్యక్షులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నరసింహారావు, సైదా, వాసు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

సేవాతత్వాన్ని అలవర్చుకోవాలి

చెవుడు, మూగ అంగవైకల్యం ఉన్నవారు స్వర్ణభారత్ ట్రస్ట్‌ను సంప్రదిస్తే వారికి వైద్య సదుపాయాలు అందిస్తామని వివరించారు. ఆర్థికంగా స్థిరపడిన ప్రతి వారు తోటి మనిషికి తమ వంతు తోడ్పాటునందించాలని కోరారు. యువతకు ఉపాధి అంశాల్లో శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ దీపావెంకట్ కార్యక్రమాలు హర్షణీయమన్నారు. ఏడాదికాలంలో స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో వివిధ ఉపాధి అంశాల్లో 2,300 మంది యువతకు శిక్షణ ఇచ్చి, 2,100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించటం సంతోషదాయకమని అన్నారు. మూడు నెలలుగా ట్రస్ట్‌లో ఆంధ్రాబ్యాంకు, జీఎంఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 79 మందికి, అబ్దుల్‌కలాం నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఇండియన్ బ్యాంకు సహకారంతో 109 మందికి వివిధ ఉపాధి అంశాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ధృవీకరణ పత్రాలు, ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలకు 2018 సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వర్ణభారత్,అబీప్ మరియు మేనేజ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అగ్రి క్లినిక్స్ అండ్ అగ్రి బిజినెస్ కేంద్రాల శిక్షణా కార్యక్రమం ఏర్పాటుపై తయారు చేసిన బ్రోచర్‌ను లాంఛనంగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మంత్రి కామినేని శ్రీనివాస్, ట్రస్ట్ అధ్యక్షులు ఎం.ప్రభాకరరావు, కార్యదర్శి సిహెచ్ వరప్రసాద్, విశ్వనాథం, ఎంపి కొనకళ్ల నారాయణ, డాక్టర్ రాజారావు, పాల్గొన్నారు.

7గురికి వినికిడి పరికరాలు

గుంటూరు రాధిక రాయుడు స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇటీవల వినికిడి లోపం కలిగిన 7గురు చిన్నారులకు శస్త్రచికిత్స పొందిన వారికి ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు చేతులు మీదుగా వినికిడి యంత్రాలు(కాక్లియర్ ఇంప్లాంటేషన్) అందజేశారు. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వైద్యమని దీనికి ప్రభుత్వాలు తమ సహకారం అందించాలన్నారు. ఇంతకు ముందు వైఎస్ రాజశేఖరరెడ్డి ఇటువంటి శస్త్ర చికిత్సలు చేయించారని, అదేబాటలో సిఎం చంద్రబాబు దాన్ని కొనసాగిస్తున్నారన్నారు. డాక్టర్ వై.సుబ్బారాయుడు, తదితరులు పాల్గొని వైద్యసేవలు అందజేశారు.

జన్మభూమి గ్రామసభలపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బాబురావు

జగ్గయ్యపేట రూరల్ : ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి పై అధికారుల చేతుల మీదుగా విధులు నిర్వహించాలని లేకపోతే సహించేది లేదని జాయింట్ కలెక్టరు 2 బాబురావు హెచ్చరించారు. మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు విఆర్ఓలు గ్రామ కార్యదర్శులతో జన్మభూమి మన ఊరు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జన్మభూమి మన ఊరు కార్యక్రమాన్ని ఈనెల 2 నుండి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. జన్మభూమి నిర్వహించే రోజుల్లో అదికారులు పలు గ్రామాల్లో ఉండి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 2వ తేదీ గ్రామాల్లో సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. 3వ తేదీ ఆరోగ్య సంరక్షణపై ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమాల గురించి తెలియజేయాలని కోరారు.ఈ నెల 4వ తేదీన పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిపై చర్చించాలన్నారు. 5వ తేదీ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశాలు, సమీక్షలు నిర్వహించాలని కోరారు. 6వ తేదీ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నిర్మాణం,7న నీటి వనరుల శాఖ ఆధ్వర్యంలో సహజ వనరులు, నీటి ప్రణాళిక 8న వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయం, పూల తోటలు, సంరక్షణ, చేపల పంపకం,9న విజన్ 2020, విజన్ 2029, 2050 ప్రణాళిక విభాగంపై కార్యక్రమం, 10న గ్రామంలో ప్రతి ఇంటికి 10 వేలు తగ్గకుండా సంపాదించే విధంగా కార్యాచరణ అభివృద్ధి లక్ష్యాలు వంటి కార్యక్రమాలు, సంస్కృతి ఆధ్వర్యంలో అష్టాదన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

పెనుగంచిప్రోలు:మండలంలో జనవరి 2 నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి వెల్ది జ్యోతి, ఎంపిడిఓ వై శ్రీనివాసరెడ్డిలు కోరారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆదివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు జన్మభూమిలో చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరు కావాలని ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సూచించారు. సమాజ వికాసం, కుటుంబ వికాసం, సమగ్ర అభివృద్ధి, వంటి అంశాలపై 5వ విడత జన్మభూమిలో చర్చించనున్నామన్నారు. ప్రతిఒక్క అధికారి సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావలసిందేనని సమగ్రమైన సమాచారంతో సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరరావు, తహశీల్దార్ కె నాగేశ్వరరావు, జెడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, ఎస్ఐ అవినాష్, మండలస్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.జన్మభూమి షెడ్యూల్:మండలంలో జనవరి 2 నుండి 11వ తేదీ వరకు జరిగే 5వ విడత జన్మభూమికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎంపిడిఓ వై శ్రీనివాసరెడ్డి తెలిపారు. 2న గుమ్మడిదుర్రు, శివాపురం, 3న తోటచర్ల, వెంకటాపురం, 4న నవాబుపేట, 5న పెనుగంచిప్రోలు, 6న లింగగూడెం, సుబ్బాయిగూడెం, 7న అనిగళ్ళపాడు, 8న శనగపాడు, వెంగనాయకునిపాలెం, 9న ముచ్చింతాల, కొళ్లికుళ్ల, 10న కొణకంచి, 11న ముళ్ళపాడులో జరుగుతుందని వారు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ వై శ్రీనివాసరెడ్డి

చిందేస్తే .. జైలుకెళ్తారు : సిఐ పివి రమణ



వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ పి.వి.రమణ

నందిగామ: పాత సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలికే పేరుతో మద్యం సేవించి చిందులేస్తే సహించేది లేదని నందిగామ సిఐ పివి రమణ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రంలో 2017 సంవత్సరానికి ముగింపు సందర్భంగా, నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనే వారికి ఇబ్బందులు కలగకుండా పోలీస్ వారు ముందస్తు చర్యలను తీసుకున్నారు. దానిలో భాగంగా నందిగామ పట్టణంలో పలు చోట్ల నాకాబందీ నిర్వహించారు. దీనిలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మహిళలు, ఇతరులతో అసభ్యకరంగా ప్రవర్తించినా, మద్యం తాగి వాహనాలు నడిపినా అరెస్టుచేసి వాహనాలు సీజ్ చేస్తామన్నారు. అతివేగంగా వాహనాలు నడిపినా , సైలెన్సర్లు తీసి శబ్దంచేస్తూ వెళ్లినా, అరుపులు, కేకలతో గ్రూపులుగా సంచరించినా అరెస్టు చేస్తామన్నారు. అశ్లీల నృత్యాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనల మేరకు మద్యం షాపులు, బార్‌లు మూసివేయాలన్నారు. స్పోర్ట్స్ బైకులు అదుపుతప్పినా ప్రాణాలకు ముప్పేనని, బైకు నడిపేవారే కాదు, ఎదురుగా వచ్చేవారికీ ప్రమాదమన్నారు. ఈ సందర్భంగా రైతుపేట జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.

ఆత్మగౌరవ దీక్ష బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఆత్మగౌరదీక్ష 13వ రోజులో భాగంగా ఉంగుటూరు మండలం ఆత్కూరులో జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదివారం బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు కుటుంబ సమేతంగా కలిసిన జిల్లా కలెక్టర్ అనంతరం బైక్‌ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకుని దాన్ని వినియోగించుకునేలా వారిని చైతన్యవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఆర్‌డిఓ సిహెచ్.రంగయ్య, ఎంపిడిఓ పిఎస్ఆర్ ప్రసాద్, తహశీల్దార్ ఎం.శ్రీనివాసు, ఇఓపిఆర్‌డి ముత్తవరపు నరసింహారావు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, గ్రామకార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



.బైక్‌ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు

గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు ఆ సంఘం వినతి పత్రం సమర్పించారు.ఆదివారం ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఆయన్ను కలిసిన సంఘనాయకులు తమ సమస్యలు విన్నవించారు .జిడిఎస్‌లకు కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలని,కమిటీ నివేదిక ఇచ్చి రెండేళ్ళు కావస్తుందని ఈ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కమిటీ సిఫార్సులు అమలయ్యేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.దీనికి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సానుకూలంగా స్పందించి,ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్ళనున్నట్టు తెలిపారన్నారు.ఈకార్యక్రమంలో ఎపిఐపిఈయు జి-సి జాతీయర కార్యదర్శి షేక్ లాలావజీర్,ఎపి అసిస్టెంట్ సర్కిల్ కార్యదర్శి కాకర్ల దుర్గాప్రసాద్,జిడిఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దోమ రఘుబాబు,నాయకులు తోట రమేష్,ఎం.సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఆవుల గోపీనాథ్

నందిగామ: అఖిల భారత విద్యార్థి సమైఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఆవుల గోపీనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరులో జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర 47వ మహాసభలలో కృష్ణాజిల్లా నుండి ఆవుల గోపీనాథ్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నట్లు గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఇంత బాధ్యతను అప్పజెప్పిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పరుచూరి రాజేంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కృష్ణాజిల్లాలో, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, ఒకే బడి, ఒకే చదువు నినాదంతో పనిచేస్తానని తెలిపారు.

తెలుగు ప్రేక్షకులు ఆదరించారు : కామ్నాజఠ్మలాని

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

తెలుగు ప్రేక్షకులు నన్నెంతగానో ఆదరించారని వారంటే నాకెంతో ఇష్టమని సినీ హీరోయిన్ కామ్నాజఠ్మలానీ అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఓ ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనటానికి గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో వెళ్తూ హనుమాన్‌జంక్షన్‌లోని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ కార్యాలయంలో కొద్దిసేపు ఆగి వెళ్లారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ తాను తెలుగులో 15 చిత్రాల్లో కథానాయికగా నటించానన్నారు.ఓకొత్త బ్యానర్‌పై శ్రీకాంత్ హీరోగా తాను హీరోయిన్‌గా తెలుగులో రెండేళ్ల తరువాత నటించబోతున్నట్లు పేర్కొంది.అనంతరం బొమ్ములూరులోని పుట్టగుంట సతీష్‌కుమార్‌కు చెందిన తౌలుపరిశ్రమను సందర్శించి అక్కడ నుంచి భీమవరం బయలుదేరి వెళ్లారు.ఈకార్యక్రమంలో పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్,టిడిపి మండల అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

బాపులపాడు మండలం రంగన్నగూడెంలో ఇటీవల మరణించిన ఇరువురికి చంద్రన్న బీమాను జలవనరులశాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ళ గోపాలకృష్ణ ఆదివారం అందజేశారు.గ్రామానికి చెందిన కటారి శ్రీనివాసరావు కుటుంబానికి తక్షణ సాయం రూ.5వేలు,చంద్రన్న బీమా రూ.5లక్షలు చెక్కు, కొలుసు శాంతకుమారి కుటుంబానికి రూ.2లక్షల చంద్రన్న బీమాను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచి నత్తా ప్రసన్నరావు,సొసైటీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరించి, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడితే గుణపాఠం తప్పదని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి పటాపంచల జమలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కోడూరు, కంభంపాడు, ఎ.కొండూరు తండా, చీమలపాడులో రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన రైతుయాత్రలో పాల్గొన్నారు.

టిడిపి నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపి మాగంటి బాబు

కైకలూరు : ప్రజలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు మెరుగైన సేవలు అందించినప్పుడే పార్టీ మనుగడ ఉంటుందని ఎంపి మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) అన్నారు. మండలంలోని ఆటపాకలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీడీపీ నియోజకవర్గ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలమైన నియోజకవర్గ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని అందుకు జమమంగళలను అభినందించారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య తలెత్తిన పార్టీ కార్యాలయానికి తెలియజేసి పరిష్కారం దిశగా నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. పార్టీ విజయవంతంగా ఉంటేనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతామని, ప్రజలకు సేవలు అందిస్తేనే పార్టీపై నమ్మకం ఉంటుందని ప్రజలు నమ్ముకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు, కార్యకర్తలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలిదిండి ఎఎంసి చైర్మన్ చైర్మన్ వల్లబనేని శ్రీనివాసచౌదరి, జడ్పిటిసి నున్న రమాదేవి, కైకలూరు, మండవల్లి, కలిదిండి, మండలాధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్‌రాజ్, తలారి వెంటకస్వామి, పోకల జోగిరాజు, టిడిపి నాయకులు చిట్టూరి రవీంద్ర, కొల్లేరు సంఘాల ప్రధాన కార్యదర్శి బలే ఏసురాజు, సయ్యపురాజు గుర్రాజు.తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి పటాపంచల జమలయ్య

ప్రజాశక్తి - ఎ.కొండూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరించి, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడితే గుణపాఠం తప్పదని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి పటాపంచల జమలయ్య అన్నారు. ఆదివారం మండలం లోని కోడూరు, కంభంపాడు, ఎ.కొండూరు తండా, చీమలపాడు గ్రామాలలో రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన రైతుయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంపలగూడెం మండలం, పెనుగొలను రైతులు నకిలీ మిర్చినారు వల్ల నష్టపోతే పరిహారం ఇవ్వాలని వ్యవసాయశాఖ కమీషనర్, కలెక్టర్ ఆదేశాల్చి సంవత్సరం అవుతున్నా నేటికి నర్సరీ యజమానులు పరిహారం ఇవ్వలేదన్నారు. ఆగ్రామంలో 87 మంది రైతులు 161 ఎకరాలలో మిర్చి పంట సాగుచేయగా నకిలీ నారు కావ డంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన నివేదికల ఆధారంగా జిల్లా కలెక్టర్ ఎకరానికి రూ.91 వేలు నష్టపరిహారం చెల్లించాలని నర్సరీ యజమానులను ఆదేశించినా వాటిని ఇవ్వనీయకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఎ.కొండూరు మండంలో కూడా నకిలీ మిరప నారుతో గిరిజన రైతులు కూడా ఈయేడాది నష్టపోయారని, వారికి కూడా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తానని, రైతుల రుణాలను పూర్తిగా మాఫీచేస్తానని వాగ్దానంచేసి అధి కారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో రూ. 88 వేల కోట్లు రు ణాలను మాఫీ చేయాల్సివుండగా రూ.11వేల కోట్లకు మాత్రమే మాఫీ జరిగిందన్నారు. ప్రభుత్వం అను చరిస్తున్న విధానాలవల్ల వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోయిందన్నారు. వ్యవసాయం చేయాలంటే రైతులు బయపడుతున్నారన్నారు. గిట్టుబాటు ధర కోసం రైతులు అనేక రాష్ట్రాలలో రోడ్లెక్కి ఆందోళణ చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదని రైతులు కన్నెరచేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని జమలయ్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం పశ్చిమకృష్ణా కార్యదర్శి పగ డాల వీరాంజనేయులు, కౌలు రైతుసంఘం పశ్చిమకృష్ణా అధ్యక్ష, కార్యదర్శులు గువ్వల సీతారామిరెడ్డి, నిమ్మగడ్డ నరసింహ్, రైతుసంఘం తిరువూరు మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, రైతుసంఘం నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, యోహాన్, కావూరి రాములు, ప్రజాసంఘాల నాయకులు గోపిరాజు, జెట్టి వెంకటేశ్వరరావు, రాముడు, గోపి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గువ్వల సీతారామిరెడ్డి

సేవకు మించిన తృప్తి మరొకటి లేదు



చీరెలు పంపిణీ చేస్తున్న కిరణ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సమాజంలో వృద్ధులకు, బడుగు వర్గాల వారికి సేవచేయడంలో ఉన్నంత తృప్తి మరోటి లేదని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి బి.కిరణ్ అన్నారు. బాడవపేట 4వ లైనులో గొర్తి సత్యవతి ఛారిటబుల్ ట్రస్ట్, విక్రాంత్ పబ్లిషర్స్ ఆధ్వర్యంలో వృద్ధులకు పేదవారికి చీరెల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిరణ్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టిన రోజు కానుకగా చీరెలు పంపిణీచేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. వృద్ధులకు సేవచేస్తున్నట్లే పేద విద్యార్థులకు కార్పొరేట్ సంస్థలు ఉపకార వేతనాలు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ గొర్తి సత్యవతి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది వృద్ధులకు, వితంతువులకు, పేదలకు ఉచితంగా 200 మందికి చీరెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తమట్రస్ట్‌తో పాటు బాడవపేట పెద్దలు సహాయ సహకారాలు అందిస్తూ పేదలకు సేవలందించడం ముదుస్వభావం అన్నారు. సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నారని వారిలో 50 శాతం మంది నిరుపేదల కోసం ట్రస్టులు స్థాపించి ఆదుకుంటే కొంతవరకు అయిన ప్రభుత్వం చేసే అభివృద్ధిలో పాలుపంచుకున్న వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్పొరేటర్ ఆతుకూరి రవి కుమార్, టి.రామి శంకర్, వి.మోహన్, జె.రాజా, బాడవ పేట యూత్ సభ్యులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

వత్సవాయి : మక్కపేట ఎంపియుపి పాఠశాల్లో నిర్వహించిన యుటిఎఫ్ సమీక్షా సమావేశంలో జగ్గయ్యపేట మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల గాంధీ చేతుల మీదుగా 2018 డైరీ, క్యాలెండరు, సిఎల్ బుక్స్, ఎటిఎం ఫౌస్ ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడేది యుటిఎఫ్ సంఘమేనని అన్నారు. యుటిఎఫ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ అతి పెద్ద సంఘమని అన్నారు. యుటిఎఫ్ వత్సవాయి మండల అధ్యక్షులు అజ్మీరు శ్రీను అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి హుస్సేన్ సాహెబ్, దస్తగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్‌వి సత్యనారాయణ, పులి శ్రీనివాసరావు, గోవిందరాజు, పాటశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూరి కృష్ణయ్య, ప్రవీణ, వత్సవాయి మండల యుటిఎఫ్ కోశాధికారి ఎం.సత్యనారాయణ, సూర్య నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ డైరీ క్యాలెండరు ఆవిష్కరిస్తున్న ఎఎంసి చైర్మన్ మల్లెల గాంధీ, యుటిఎఫ్ నాయకులు



పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

క్యాలెండర్ ఆవిష్కరణ

పెనుగంచిప్రోలు : మండల పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్‌ను ఆదివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ వై శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ కె నాగేశ్వరరావు, ఎంపిపి వెల్ది జ్యోతి, జెడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవిలు ఆవిష్కరించారు. ప్రతి ఏడాది పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ముద్రించి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు చుంచు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, షేక్ నజీర్, సునీల్, నరేందర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - జి.కొండూరు

ప్రభుత్వం జనవరి రెండు నుండి చేపట్టిన జన్మభూమి మహోత్సవాలను జయప్రదం చేయాలని మండల టిడిపి ప్రధాన క్యారదర్శి కొల్లి నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ప్రజల అవసరాలను, అభ్యర్ధనలను గుర్తించిన ప్రభుత్వం జన్మభూమి గ్రామ సభలు ద్వారా వారి సమ స్యలను తక్షణమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. పేదరికంలో బాధలుపడుతున్న ఆర్తులను ఆదుకోవడ మే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి గ్రామసభల ద్వారా అధికారులను, ప్రజాప్రతినిధుల ను ప్రజల వద్దకు తీసుకురావడం జరుగుతుందన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో పాటు జన్మభూమి కమిటీలు, ప్రజా ప్రతిని ధులు, పార్టీ నాయకులు, కలిసి ఒక ఉత్సవంలా జన్మభూమిని జరపబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిఒక్కరు సేవాభావంతో ముందుకొచ్చి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న నాగేశ్వరరావు)

పల్లెప్రగతికి పంచదార పరిశ్రమలే పట్టుకొమ్మలు

ప్రజాశక్తి - మొవ్వ

గ్రామీణ ప్రాంతంలో రైతన్నలకు నికర ఆదాయాన్నిచ్చే చెరకు పంట నుంచి చక్కెర తయారుచేసే పంచదార పరిశ్రమలే పల్లెప్రగతికి పట్టుకొమ్మలని లక్ష్మీపురం కెసిపి డిజిఎం మండవ రామ్మోహనరావు పేర్కొన్నారు. మొవ్వ ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మిగిలిన పంటల మాదిరిగా వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలతో సంబంధం లేకుండా నికర ఆదాయానిచ్చే చెరకుసాగుపై రైతులు అధిక సంఖ్యలో ఆసక్తిచూపుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని చెరకు కర్మాగారాలకంటే లక్ష్మీపురం కర్మాగారం ఆదాయంతో సంబంధం లేకుండా రైతు శ్రేయస్సుకు విశేష కృషిచేస్తుందని, దీంతో ఎన్నో అవార్డులు అందుకుందన్నారు. కార్మిక రక్షణ, నాణ్యతాప్రమాణాలు సాధించటంతోపాటు సమాజసేవలో పలు అభివృద్ధి పనులకు సహకరిస్తుందన్నారు. మన ప్రాంత చెరకుతోపాటు డెల్టా షుగర్స్ కింద ఉన్న పంటతో కలిపి 1.75లక్షల టన్నులు గానుగ ఆడనున్నట్లు తెలిపారు. విత్తనం వేసిన దగ్గర నుంచి రైతులకు కావల్సిన అన్ని యాజమాన్య పద్ధతులను, సాంకేతిక సలహాలను అందిస్తూ నిత్యం రైతులతో మమేకమై ప్రోత్సహిస్తుందన్నారు. వీరితోపాటు కంపెనీ ఎడ్వయిజర్ వెంకటేశ్వరరావు, క్షేత్రపరిశీలకులు వేణు, శ్రీనివాస్, రవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహనరావు

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా
సోమవారం 1
జనవరి 2018

ప్రాధాన్యత పెరిగినా అభివృద్ధి దూరంలోనే...

ప్రజాశక్తి - విజయవాడ స్పోర్ట్స్

గుతున్న నేపథ్యంలో (జిల్లా) నుండి అనేక మంది విద్యార్థులు ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ప్రాధాన్యత పెరిగినా అందుకు తగిన ఏర్పాట్లు, కసరత్తు విషయంలో వెనుకడే ఉన్నట్లు తెలుస్తోంది.

క్రీడా శాఖ పై పట్టు లేని క్రీడా మంత్రి

రాష్ట్ర యువజన సర్వీసులు - క్రీడా శాఖ మంత్రిగా కొల్లు రవీంద్ర బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా నేటి వరకు కొల్లు రవీంద్రకు క్రీడా శాఖపై పట్టు లేదన్నది వాస్తవం. దీంతో ఆయన పూర్తిగా క్రీడా వ్యవస్థపై అవగాహన లేని విధంగా వ్యవహరిస్తున్న తీరు సైతం అందరిని కలవరపెడుతుంది. పైగా ఆయన పలు సందర్భాల్లో క్రీడలకు సంబంధం లేని వ్యాఖలు చేయడం కూడా హాస్యాస్పదంగా మారింది. ఈ మధ్య కాలంలో టిడిపి ఎంఎల్ఎలు పలు సందర్భాల్లో అవగాహన లేని విధంగా ప్రవర్తించడం, విజయవాడ తూర్పు ఎంఎల్ఎ జలీల్‌ఖాన్ కాంలో ఫిజిక్స్ చదివానని, చెప్పడం టిడిపి ప్రతినిధులకు అవగాహనా రాహిత్యాన్ని ప్రదర్శిస్తుంది. ఇదే కోణంలో ఏప్రిల్‌లో జరిగిన బేస్ బాల్ క్యాంప్ ప్రారంభంలో పి.వి.సింధూను బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అని పలకడానికి బదులు బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అని సంబోధించడం కూడా మంత్రికి ఏ మేర క్రీడలపై అవగాహన ఉందో తెలియజేస్తుందని పలువురు బహిరంగంగానే విమర్శలు గుప్పించారు.

శాప్ పాలకమండలి కాలం అనంతరం నూతన కమిటి లేని వైనం

శాప్ పాలకమండలి కాలం పూర్తయిన తరువాత నేటి వరకు నూతన పాలకమండలిని ఏర్పాటు చేయలేదు. దీంతో పాలనాపరమైన నిర్ణయాలు, ప్రజాభిప్రాయం లేని అభిప్రాయాలనే అధికంగా తీసుకుంటున్నారని క్రీడా అధికారులపై విమర్శలు గుప్పుమన్నాయి. అందుకు అనుగుణంగా అధికారులదే పూర్తి బాధ్యతగా పేర్కొంటూ ప్రభుత్వం కూడా జీ.వోను విడుదల చేయడం కూడా కొంత మేర క్రీడాఅభివృద్ధికి అడ్డంకి ఏర్పడిందనే చెప్పాలి. ఈ కోణంలో మాజీ చైర్మన్ పి.ఆర్.మోహన్‌ను తిరిగి చైర్మన్‌గా ఏర్పాటు చేయాలని చంద్రబాబు అనుకున్నా నేటి క్రీడా రాజకీయాల వలన సిఎం ఆ సాహసం చేయలేదనే వాదన బలంగా వినిపించింది. దీంతో బాధ్యత మొత్తం అధికారులకే ప్రభుత్వం కట్టబెట్టింది. శాప్‌కు పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యంగా మారిందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

అధికారులదే పాలన : అంతా గోప్యం

పాలకమండలి పదవి కాలం అనంతరం తిరిగి కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో క్రీడా అధికారుల పాలన అంతా గోప్యంగా సాగుతుందనే విమర్శలు వచ్చాయి. అందుకు అనుగుణంగానే కొంత మంది అధికారులు కొన్ని మైదానాలలో అన్ని వసతులు ఉన్నట్టు చూపించి భారిగా డబ్బులు దండుకున్నారని గత ఆరు నెలల క్రితం స్వయంగా మాజీ శాప్ చైర్మన్ పి.ఆర్.మోహన్ చంద్రబాబు ముందు బహిరంగంగానే విమర్శలు చేశారు. దీంతో ఒక్క సారిగా క్రీడా లోకం ఉలిక్కిపడింది. అయితే సి.ఎం.దీనిని లైట్ తీసుకోవడంతో సరైన విచారణ జరగలేదు. ఇందుకు నిదర్శనం అప్పటి మాజీ కృష్ణా జిల్లా డిఎస్‌డివో, ప్రస్తుత శాప్ ఓఎస్‌డి పి.రామకృష్ణ హయాంలో ఈడ్పుగల్లులో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ ఉదాహరణ అని చైర్మన్ పి.ఆర్.మోహన్ పేర్కొన్నారు. బహిరంగంగానే ఓ.ఎస్.డి తీరును ఆయన తప్పుబట్టారు. ఇదే తరుణంలో క్రీడల్లో రాజకీయాలు జాతీయ స్థాయిని మించిపోయాయి. స్వయంగా క్రీడల్లో టిడిపి నేతలు ఎవరూ జోక్యం చేసుకోవద్దని సిఎం చంద్రబాబు టిడిపి నేతలను హెచ్చరించారు. దీంతో నేటికి క్రీడల్లో రెండు గ్రూపుల్లో కొనసాగుతున్నాయి. రెండు సంవత్సరాల క్రితం టిడిపిలో ఉన్న రెండు గ్రూపుల్లో గల్లా జయదేవ్ వర్గానికి గుర్తింపు ఇస్తూ సిఎం అధికారికంగా ప్రకటన విడుదల చేయడంతో సిఎం.రమేష్ వర్గం కోర్టును ఆశ్రయించారు. అయితే గల్లా జయదేవ్‌కు చెందిన కంపెనీల్లో ఐఒఎ (ఇండియన్ ఒలింపిక్స్ సంఘం)కు చెందిన రామచంద్రన్ కుమారుడు ఉద్యోగం చేస్తున్నారని ఈ కోణంలో భారీగా ముడుపులు చేతులు మారాయని కోర్టును సి.ఎం.రమేష్ వర్గం ఆశ్రయించడం, కోర్టు ఆరిబ్రిటేషన్ కమిటీని వేయడం, దీనికి తోడు గత నెలలో జరిగిన ఐఒఎ ఎన్నికల్లో రామచంద్రన్ తప్పుకోవడం గల్లా జయదేవ్ వర్గానికి గుర్తింపు రద్దు చేసి, సి.ఎం.రమేష్ వర్గానికి గుర్తింపును కేటాయించడంతో రాష్ట్ర టిడిపి సైతం సైలెంట్‌గా ఉన్నారు. దీంతో మరలా అధికారం చేతులు మారడం, తిరిగి గల్లా జయదేవ్ వర్గం కోర్టును ఆశ్రయించడంతో కథ మొదటికి వచ్చింది. ఇలా టిడిపిలోని రెండు వర్గాలు కుమ్ములాటలకు పాల్పడటంతో క్రీడా అభివృద్ధి కుంటుపడిందని క్రీడాకారులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సిఎం సైతం క్రీడలలో అభివృద్ధిని ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. రాబోవు 2018 సంవత్సరంలో అయినా క్రీడలు అభివృద్ధి చెందాలని క్రీడాకారులు ఆశ పడుతున్నారు. సరైన పాలన లేకపోవడంతో అధికారులు అడిందే ఆట-పాడిందే పాటగా క్రీడా పాలన కొనసాగుతుంది. అందులోను ముఖ్యంగా శాప్ ఓఎస్‌డి గల్లా జయదేవ్ వర్గానికి కొమ్ముకాస్తున్నారని, 30 లక్షలను దొడ్డి దారిన దుర్వినియోగం చేశారని రెజ్లింగ్ సంఘం ఆరోపిస్తుండటం, అందుకు సంబంధించిన ఆధారాలతో సైతం మీడియా ముందుకు రావడంతో అధికారులు పాలన అంతటా డబ్బు మయంగా కొనసాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే శాప్ ఓఎస్‌డి రామకృష్ణ పై చర్యలు తీసుకుంటామని శాప్ ఎమ్‌డి తమకు హామీ ఇచ్చారని రెజ్లింగ్ సంఘం పేర్కొంది. దీంతో సరైన క్రీడా పాలకమండలి లేకపోవడంతో అధికారుల దనదాహం పెరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.

2017-22 క్రీడా పాలసీ పై చర్చ ఏది

2017-22 క్రీడా పాలసీని రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అనుగుణంగా క్రీడా పాలసీని ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే ఈ పాలసీలో క్రీడాకారులకు స్కాలర్ షిప్‌లు, ఆర్థిక సహాయాలు, క్రీడా సౌకర్యాల కల్పన, క్రీడలకు రిజర్వేషన్ ఏర్పాటు చేయడం ఇలా తదితర అంశాలను క్రీడా పాలసీలో పొందు పరిచినా మొత్తం అధికారులు ఏకపక్షంగా ఈ పాలసీని ఆమోదించారని, క్రీడా సంఘాల నుండి సరైన అభిప్రాయాలను తీసుకోలేదని వాదన బలంగా వినిపించింది. అయితే దీనిపై సమగ్రమైన చర్చ జరిపి అందరికీ ఆమోదయోగ్యమైన క్రీడా పాలసీని తీసుకురావాలని పలువురు క్రీడా ప్రతినిధులు పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో క్రీడా అభివృద్ధి మరుగున పడుతుందని పలువురు క్రీడా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులకు నచ్చిన వారికి అన్నీ ఆమోదం

ఈ మధ్య కాలంలో, అందులోను 2017 సంవత్సరం మొత్తం చూస్తే అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు మాత్రమే రాష్ట్రంలో బాగా జరిగాయి. అయితే క్రికెట్ మాత్రం ఎసిఎ, బిసిసిఐ స్వయంగా పరిశీలిస్తుండగా, రాష్ట్రంలో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్ క్రీడా సంఘాలకు మాత్రం శాప్ అధికారులు అన్నీ సమకూర్చారు. వారు అడిగిన నిధులను కూడా ఎటువంటి అనుమానాలు లేకుండా విడుదల చేశారు. అందు లోను ఇష్టానుసారంగా టోర్నీలను కూడా నిర్వహించేశారు. దీంతో మిగిలిన క్రీడా సంఘాలు క్రీడల నిర్వా హణకు సిద్ధమైన వీరికి లేని సహాయం ఆ రెండు క్రీడలకే ఎందుకనే సందే హాన్ని అందరూ వ్యక్తం చేస్తు న్నారు. దీంతో అధికారులు అన్ని క్రీడలను ప్రోత్సహించాలని వారు కోరుతున్నారు. ఇలా 2017లో క్రీడా లోకం అంతటా 10 శాతం అభివృద్ధి, మిగిలిన 90 శాతం రాజకీయాలు, గొడవలు, కొట్లాటలు, కోర్టు కేసులు ఇలా గడిచాయి. 2018 సంవత్సరం అయినా క్రీడాశాఖ అభివృద్ధిలో ముందుంటుందని క్రీడాకారులు భావిస్తున్నారు.

2017వ సంవత్సరంలో మొత్తం 8 నెలలు ప్రభుత్వమే క్రీడాధికారం చేపట్టి పాలన చేసింది. ఉరుకులు - పరుగుల జీవితంలో క్రీడలు మనిషిలో భాగమైపోయాయి. నేటి ఆధునిక యుగంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా క్రీడలు అవసరం. అటువంటి క్రీడాశాఖ 2017లో చేసిన పనులు-సాధించిన విజయాల సంఖ్య చూసుకుంటుంటే క్రీడా అభివృద్ధి 10 శాతం ఉంటే 10 శాతంలో కూడా పనులు ఇంకా నిర్మాణదశలో ఉన్నాయి. మిగిలిన 90శాతం మాత్రం రాజకీయాలు, సంఘాల కొట్లాట, రాష్ట్రంలో ప్రతి క్రీడకు రెండేసి సంఘాలు, ప్రతి జిల్లా కేంద్రానికి రెండేసి సంఘాలు పుష్కలంగా దర్శనమిస్తున్నాయి. కాని మండల స్థాయి, సంఘాలు మాత్రం లేవు. క్రీడల అభివృద్ధిలో క్రీడాసంఘాలదే ప్రధాన పాత్ర. అటువంటి క్రీడా సంఘాలు మాత్రం టిడిపి హయాంలో యథేచ్ఛగా కొట్లాడుకుంటున్నాయి. కానీ టిడిపి ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తున్నట్లు చూస్తుండటం క్రీడా కారులను 2017లో నిరుత్సాహంగా ఉన్నారు.

2017 క్రీడా సంవత్సరం అంతటా ప్రభుత్వ పక్ష పాలనే

క్రీడా శాఖ పై పట్టు లేని క్రీడా మంత్రి

శాప్ పాలకమండలి రద్దు-నూతన కమిటి లేని వైనం

అధికారులదే పాలన, అంతా సీక్రేట్

అమరావతీ ప్రాంతంలో క్రీడా అభివృద్ధికి శంకుస్థాపనలు

2017-22 క్రీడా పాలసీ పై చర్చ ఏది



కబడ్డీ పోటీలు (ఫైల్)

అమరావతి ప్రాంతంలో క్రీడా అభివృద్ధికి శంకుస్థాపనలు

ఆంధ్ర రాజధానిగా విజయవాడ (అమరావతి ప్రాంతం) ఏర్పడటంతో అమరావతి ప్రాంతంలో పలు క్రీడాభివృద్ధికి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరిగాయి. అమరావతిలో క్రీడా కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో క్రీడా మైదానాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ప్రకటించి జీవోను విడుదల చేశారు. రాజధాని ప్రాంతంలోని అన్ని నియోజకవర్గాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసే పనిలో జిల్లా అధికారులు నిమగ్నమయ్యారు. ప్రతి పాఠశాల్లో తప్పనిసరిగా క్రీడలను ఎర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇలా రాజధాని ప్రాంతానికి క్రీడా అభివృద్ధిలో అధిక శాతం ప్రాధాన్యతను కల్పించారు. అయితే ఇవన్ని నిర్మాణ దశలోనే ఉండటం గమనార్హం.

రౌండప్ 2017 క్రీడలు

(గ్రూపుల

మూలపాడులో క్రికెట్ పోటీలు (ఫైల్)



సాధారణంగా నూతన సంవత్సర వేడుకలంటే స్వీట్లు పంచుకోవడం.. ఒకరినొకరు అభినందించుకోవడం.. గ్రీటింగులు పంచుకోవడం ఇదే. ముఖ్యంగా యువత బైకులపై చక్కర్లు కొడుతూ నానా హడావిడి చేస్తారు.. ఇదంత ఒకభాగమైతే.. నూతన సంవత్సరాన్ని నూతన లక్ష్య సాధనకు ఆయుధంగా చేసుకోవాలని పలువురు విద్యాధికులు చెబుతున్నారు. గతేడాది మన బలహీనతలను మననం చేసుకుని, ఈ యేడాదికి వాటిని అధిగమించి ముందుకు పయనించాలని అభిలషిస్తున్నారు.



లక్ష్యం వైపు అడుగులేద్దాం..

నూతన ఆశలతో 2018కి ఆహ్వానం..

ప్రజాశక్తి - మచిలీపట్నం

విద్యార్థులు చదువుల్లో, ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడం, నూతన మెళకువలను తెలుసుకోవడం, యువత లక్ష్యాల సాధన దిశలో ఉండాలి. ఇదే నూతన సంవత్సరం సారం. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతాన్ని ఉత్సాహభరితంగా ఆహ్వానిస్తున్నారు.

విద్యార్థులు ఇలా చేయాలి..

విద్యార్థులు తాము కష్టపడి చదువుకోవాలని సంకల్పించాలి. తాము ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నామో, వాటిని ఎలా అధిగమించాలో ప్రణాళికలు వేసుకుంటే మంచిది.. కావాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలి.

ఉద్యోగాల వేటలో ఉండే యువత..

ముఖ్యంగా ఉద్యోగాల సాధనలో ఉన్నవారు ఈ యేడాది ఎలాగైనా ఉద్యోగాన్ని సాధించాలని పట్టుదలగా లక్ష్యం పెట్టుకోవాలి. అందుకు తగిన కృషి కూడా చేయాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందనేది గుర్తించాలి. పుస్తకాల పఠనం దగ్గర నుండి సమయ పాలనలోనూ జాగ్రత్త వహించాలి.

ఉద్యోగులు ప్రగతి సాధించాలి..

వివిధ ఉద్యోగాలు చేస్తున్న వారు తాము చేస్తున్న పనుల్లో నూతన విధానాలను అవలంభించాలి. మెళకువలను తెలుసుకోవాలి. మహిళలైనా, పురుషులైనా ఎవరైనా సరే ఇదే పద్ధతిని అవలంభించుకోవాలి.

ఎన్నో
అనుభవాలు మధురమైన జ్ఞాపకాలుగా
మిగిలిపోతున్నపుడు
ఒక ఆశ స్వప్నమై కళ్ల ముందు
కదులుతున్నపుడు
ఒకొత్త అనుభూతిని జ్వలింపచేసే
సందర్భంలో.......
మనిషి మస్తిష్కంలోదాగి ఉన్న ఆలోచన
దొంతరల్ని విప్పి చూస్తే అన్నీ వికృతాలే .....
పరుగుల ప్రపంచపు కాన్వాయ్‌పై రంగులు
అద్దడానికి పోటీపడుతున్నట్లు
అద్దే రంగుల్ని అందుకోలేక రాలిపోతున్న ట్లు
ఆశల కలల్ని పులుముకోలేక కుమిలిపోతున్నట్లు
ఓ సంక్లిష్ట సందిగ్ధ అవస్థ కనిపిస్తోంది.
పల్లె చిత్రమూ మారిపోతోంది
మట్టి వాసనకు బదులు మద్యం వాసన ఒంటి
నిండా పులుముకుంది!
ఊరి చివర కల్లు కుండ పోయి నిఖార్సైనా
మద్యం సీసాలు నాట్యం చేస్తున్నాయ్.
రాత్రి పగలూ పల్లె మైకంతో ఊగిపోతోంది.
!!
మనావతను డొల్లబరుస్తూ
ఉన్మాదానికి,ఉద్రేకాన్ని,
ఉగ్రవాదాన్ని ఉపేక్షిస్తూ
ఉదాసీనతను,నిస్సాహాయతను
ఆశ్రయిస్తూ ప్రపంచపటాన్ని పిడికిటి బందిస్తూ
అక్కరకు రాని నెట్ జనులను
అరచేతిలో పెట్టుకొని యువత కాలయాపన
కనిపిస్తోంది!!
మానవత్వాన్ని వృద్ధాశ్రమాల్లో బందీ చేసి
మర బొమ్మలకు మానవతను రుచి
చూపిస్తున్నారు.
మరబొమ్మలకు కాదు...సాటి మనిషికి
చూపించాలి
మానవతను పరమావధిగా మలిచినపుడు ఓ
విస్ఫోటనం పుట్టాలి!
ఆవిస్ఫోటన శకలాలను ఒడిసి పట్టుకొని
విత్తనాలుగా చల్లాలి
బండ బారుతున్న బ్రతుకుల్లో మానవతను
మేల్కొలపాలి!!
మనల్ని ఎవరో శాసించడం కాదు! మనకి
మనమే శాసించుకోవాలి.
మనగాలిని ఎవరో పీల్చుకోవడం
కాదు... మనమే శ్వాసించుకోవాలి
ఆ శ్వాసతోనే కొత్త శకానికి నాందీ
పలకాలి!అది ఈ రోజే కావాలి!!

రొపెంల్లి అచ్యుతరావు

మోతమోగుతున్న ధరలు

ప్రజాశక్తి - మచిలీపట్నం

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ప్రతిఒక్కరూ ఆనందోత్సవాలతో మునిగితేలుతుండగా స్వీట్లు, కేక్‌ల అమ్మకాలు రెట్టింపు జరిగాయి. వీటితో పాటు పండ్లు, పూలు, పూలదండల విక్రయాలు పెద్దఎత్తున జరుగుతుండగా వీటి ధరలకు కూడా అదేస్థాయిలో రెక్కలొచ్చాయి. కేక్‌లను పౌన్లలో ఉంచి విక్రయిస్తున్నారు. ఆర్డినరీ కేక్ పౌన్ రూ.100 ఉండగా, కూలింగ్ కేక్ అయితే పౌన్ రూ.150 ఉంది. గత సంవత్సరం రూ.80కు ఆర్డినరీ కేక్‌ను విక్రయిస్తే ఈ ఏడాది రూ.20 అదనంగా అయింది. కూలింగ్ కేక్ కూడా రూ.30 పెచ్చుగా అదనంగా అమ్ముతున్నారు. ఇక యాపిల్ పండ్ల ధరలు చుక్కల్లో ఉంది. చిన్న సైజు యాపిల్ రూ.30 ఉండగా, పెద్ద సైజు అయితే రూ.50 పలుకుతుంది. పూలదండలు రూ.70 నుండి రూ.100 ఉంటే, ప్రత్యేకంగా తయారుచేసిన దండలు రూ.500, రూ.1000కు కూడా విక్రయిస్తున్నారు. ఇక బొకేలు విషయంలో ఒక ధరని లేదు. ఇష్టానుసారంగా ధరలు పెరిగాయి. బందరు పట్టణంలో హోటళ్లలో కాకుండా రోడ్ల పక్కన విక్రయించే బిర్యానీ సెంటర్లు చిన్న, పెద్ద కలిపి 50కి పైగా ఉంటాయి. ఈ బిర్యాని సెంటర్లలో ప్రతిరోజూ అధిక సంఖ్యలో విక్రయాలు జరుగుతుండగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్‌లను విక్రయించే విధంగా బిర్యాని విక్రయించే సెంటర్లు వెలిశాయి. బేకరీలు ముందస్తుగా కేక్‌లు తయారుచేసి సిద్ధంగా ఉంచగా కొంతమంది బేకరీలు వద్ద కేక్‌లు కొనుగోలు చేసి మారు వ్యాపారం కూడా చేస్తున్నారు. ఇదిలా ఉండగా మద్యం మాత్రం ఏరులై పారుతోంది. డిసెంబర్ 31 ఆదివారం సెలవు దినం కావడంతో మందుబాబులకు రెట్టించిన ఉత్సాహంగా ఉంది. మద్యం షాపులు ఉదయం 11 గంటల తర్వాత తెరవాలనే నిబంధన ఉంది. అయితే మద్యం వ్యాపారులు మాత్రం నిబంధనలు పక్కన పెట్టి ఉదయం 7 గంటల నుండే విక్రయాలు చేయడంలో తలమునకలయ్యారు. ఎంఆర్‌పి ధరల కన్నా అధికంగా విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ధరలను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖాధికారులు షాపుల వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. పైగా 31వ తేదీ రాత్రివేళ మరో రెండు గంటల పాటు అదనంగా మద్యం విక్రయించుకునేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లుగా మద్యం వ్యాపారులు తెలుపుతున్నారు. మద్యాన్ని బాగా తాగించాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక జిల్లా పోలీసు అధికారులు మాత్రం మద్యం సేవించి 31వ తేదీ రాత్రి వాహనాలు నడిపేవారు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని 48 గంటల ముందు నుండే హెచ్చరిస్తున్నారు. అయితే ఇవేమీ మందుబాబులు పట్టించుకునే స్థితిలో లేనట్లుగా తెలుస్తోంది. సాయంత్రం ఆరు గంటల నుండే బందరు పట్టణంలో యువకులు బైక్‌లపై రయ్‌న దూసుకుపోయే పరిస్థితి కనిపిస్తుంది. ప్రధాన రహదారుల్లో సైతం మితిమీరిన వేగంతో ఎస్ ఆకారంలో మెలికలు తిరుగుతూ వాహనాలు నడుపుతున్నా కనీసం నియంత్రించే పోలీసు సిబ్బంది మాత్రం ఎక్కడా కనిపించలేదు. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ మద్యం షాపులు, బార్లకు 100 గజాల దూరంలో మాటువేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారి కోసం పోలీసు అధికారులు, సిబ్బంది ఎదురుచూడటం కనిపిస్తుంది. ఏదిఏమైనప్పటికీ నూతన సంవత్సర వేడుకల్లో ఎక్కువ శాతం మంది మునిగితేలుతున్నట్లుగా ఆదివారం జరుగుతున్న దృశ్యాలను చూస్తే అవగతమౌతోంది.



మచిలీపట్నంలో పులదండలు, కేక్‌లు, పండ్ల అమ్మకాలు





మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుముఖంగా ఉన్నారని, త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తవుతుందని ఏపి మత్స్యకార సహకార సంఘాల చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి పేర్కొన్నారు. ఆదివారం అవనిగడ్డకు విచ్చేసిన ఆయన ఆర్అండ్‌బి అతిథిగృహంలో విలేకర్లతో మాట్లాడారు.

రవికాంత్‌తో స్టింగ్ ఆపరేషన్ : నాని

గుడివాడ : ప్రజల చేత ఎన్నుకున్న వైసిపి ఎమ్మెల్యేల దగ్గర నుండి కిందిస్థాయి కౌన్సిలర్ల వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కింది స్థాయి నాయకుల వరకు ఏ విధమైన ప్రలోభాలకు గురి చేస్తున్నారో బహిర్గత పరిచేందుకే తనకు సోదరుడైన చోరగుడి రవికాంత్‌తో కలిసి స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి నిజాలు బహిర్గతం చేస్తానని గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. ఆదివారం స్థానిక శరత్ థియేటర్‌లోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది ఇదే రోజున తన సోదరసమానుడైన రవికాంత్ తన మాటకు విలువనిచ్చి వైసిపి నుండి గెలిచి టిడిపిలో చేరిన మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావును చెప్పుతో కొట్టి బుద్ధి చెప్పాడన్నారు. మూడుసార్లు తన చేతిలో ఓడిపోయిన రావి వెంకటేశ్వరరావు తన పార్టీకి చెందిన కౌన్సిలర్లను, స్థానిక ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురి చేసి తనను బలహీనపరచాలని కుట్రలు పన్నారన్నారు. అందులో భాగంగానే పదవుల కోసం యలవర్తి ఎవరు చేయని నీచ సంస్కృతికి తెరలేపారన్నారు. టిడిపి చేస్తున్న జిమిక్కులను ప్రజలకు తెలపాలనే లక్ష్యంతోనే రవికాంత్‌ను మంత్రుల సమక్షంలో పార్టీలో చేరేలా ప్లాన్ చేశానన్నారు. తాను టిడిపి నుండి వైసిపిలో చేరేటప్పుడు రవికాంత్ తన వెన్నంటి ఉన్నాడని గుర్తు చేశారు. జగన్ వద్దకు టిడిపి ఎమ్మెల్యేలు ఎంతో మంది పార్టీలోకి చేరతానని వస్తున్నా వారికి పార్టీకి, పదవికి రాజీనామా చేసి రావాలని నిబంధన పెట్టారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రులు ఆత్మవిమర్శ చేసుకుని ఇలాంటి దిగజారుడు, నీచ సంస్కృతిని విడనాడాలని హితవు పలికారు. మునిసిపల్ ప్రతిపక్షనేత చోరగుడి రవికాంత్ మాట్లాడుతూ తాను నాని కోసం ఎంతటి సాహసానికైనా సిద్ధమేనని, అందుకే యలవర్తి ఆడుతున్న డ్రామాలను బయటపెట్టేందుకు తాను వ్యూహాత్మకంగా ఎమ్మెల్యే నాని చెప్పిన విధంగా పార్టీ మారినట్లు నాటకం ఆడానన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జీ), వైసిపి పట్టణాధ్యక్షులు గొర్ల శ్రీను, కో-ఆప్షన్ సభ్యులు సర్దార్ బేగ్, వైసిపి నాయకులు మండలి హనుమంతరావు, రేమల్లి నీలాకాంత్(పసి), మట్టా విక్టర్, లోయ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి మునిసిపల్ ప్రతిపక్ష నేత చోరగుడి



చోరగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

గుడివాడ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 2018 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం స్థానిక సత్యనారాయణపురంలోని యుటిఎఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ గుడివాడ మండల శాఖ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.గోవర్ధనరావు, కార్యదర్శులు కె.ఎల్ శ్రీనాథ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.రాజా, సభ్యులు ఎం.వి బేతాళరావు, గుడివాడ పట్టణ, మండల, పెదపారుపూడి, గుడ్లవల్లేరు, ముదినేపల్లి, నందివాడ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాకర్ల వీధిలోని జయలక్ష్మీ ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్-2018ను గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జీ), వైసిపి పట్టణాధ్యక్షులు గొర్ల శ్రీను, కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మీ, అల్లం సూర్యప్రభ, కో-ఆప్షన్ సభ్యులు సర్దార్ బేగ్, వైసిపి నాయకులు మండలి హనుమంతరావు, రేమల్లి నీలాకాంత్(పసి), గుదే నాగ వెంకట రమేష్ పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ

గుడివాడ : కార్మికుల సంక్షేమం కోసం మేస్త్రీల చేస్తున్న కృషి అభినందనీయమని ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అన్నారు. ఆదివారం స్థానిక భాస్కర థియేటర్‌లో బాపూజీనగర్‌కు చెందిన రాడ్ బెండింగ్ మేస్త్రీ పచ్చ సీతారామస్వామి(సీతయ్య), అతని వద్ద పని చేసే 25 మంది కార్మికులకు రూ.25వేల విలువ గల నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికెఆర్, వియన్‌బి కళాశాల కార్యదర్శి వేములపల్లి వెంకటేశ్వరరావు(నందివాడ బాబు), టిడిపి నాయకులు పాలడుగు ధర్మపాల్(బుజ్జి), జోగా బాలకృష్ణ, కాశీ ప్రసాద్, కొడాలి సుబ్రహ్మణ్యేశ్వరరావు (చిన్నిబాబు), కర్రా గాబ్రియేలు పాల్గొన్నారు.

చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం

గుడివాడ : సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండే చేనేత వస్త్రాలను అందరూ వినియోగించుకోవాలని, కార్మికులను ప్రోత్సహించాలని మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఒస్ హోమ్‌లు ఏర్పాటు చేసిన సంక్రాంతి చేనేత హస్తకళా ప్రదర్శన, అమ్మకం ఎగ్జిబిషన్‌ను యలవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ చేనేత కళాకారులు, వినియోగదారుల మధ్య అవగాహన పెంపొందించేందుకు ప్రతి చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, నిర్వాహకులు సింహాద్రి, వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ సండే

గుడివాడ : పిల్లల్లో తమలో దాగి ఉన్న నైపుణ్యతను ప్రదర్శించేందుకు హ్యాపీ సండే చక్కటి వేదిక అని ఇన్‌చార్జి కమిషనర్ ఎం.గోపాలరావు అన్నారు. ఆదివారం స్థానిక ఎజికె ఉన్నత పాఠశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హ్యాపీ సండే కార్యక్రమానికి పట్టణంలో పలు పాఠశాలలు కళాకారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు తమకు తెలిసిన క్రీడలు, డ్యాన్స్‌లు, హాస్య సన్నివేశాలతో అలరించారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి- పెదపారుపూడి

మినుము పంటకు పల్లాకు తెగులు రాకుండా రైతులు సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఎఇఒ గరికె రవికుమార్ అన్నారు. మండలంలోని సోమవరప్పాడు గ్రామంలో మినుము పంటను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పల్లాకు తెగులుకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పల్లాకు తెగులును వ్యాప్తి చేసే తామర పురుగుల నివారణకు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఒలు, రైతులు, పాల్గొన్నారు.

రేపటి నుంచి మండలంలో 'జన్మభూమి-మా ఊరు'

పెదపారుపూడి : జన్మభూమి కార్యక్రమం ఈనెల 2వ తేదిన వీరంకి, అమీనాపురం గ్రామాల్లో జరుగుతుందని పమిడిముక్కల స్పెషల్ ఆఫీసర్ పెంటోజిరావు అన్నారు. ఆదివారం పమిడిముక్కల మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులంతా జన్మభూమిలో నిమగ్నమై పనులు చేయాలన్నారు. గ్రామాల్లో పింఛన్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మండల తహశీల్దార్ రాజకుమారి, ఎంపిడిఒ విద్యాధరి, కృష్ణాపురం సెక్రటరీ సత్యనారాయణరావు, లంకపల్లి సెక్రటరీ ప్రభుకుమార్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్య వేడుకలు

గుడివాడ : పేద విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడం చాలా ఆనందకరమైన విషయమని మునిసిపల్ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ (బాబ్జీ) అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలోని బి.సి బాలికల వసతిగృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి బి.సి సెల్ పట్టణాధ్యక్షులు జమదగ్ని ఆధ్వర్యంలో విద్యార్థినీలకు పండ్లు పంపిణీ, స్థానిక వృద్ధులకు సత్కారాలు నిర్వహించి కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షులు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, సర్దార్ బేగ్, చింతల భాస్కరరావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం : ఎంపి మాగంటి

కైకలూరు : వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఏలూరు ఎంపి మాగంటి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక మార్కెట్ యార్డులో వాకర్స్ క్లబ్ ఏర్పాటు చేసుకుని షటిల్‌బ్యాడ్మింటన్ కోర్టును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజులో కొద్దిసేపైనా ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో వ్యాయమం చేయాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, దానిని కాపాడుకునేందుకు మంచి ఆహారపు అలవాట్లుతో పాటు శరీరక వ్యాయామం కూడా అవరమన్నారు. వాకర్స్ తామే స్వయంగా ట్రాక్, కోర్టు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. వీరికి తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు,మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, ఎఎంసి చైర్మన్ సామర్ల శివకృష్ణ, ఎతం శ్రీనివాసరావు, పూలా రాజీ, చింతపల్లి వెంకట నారాయణ, బలే చంటి, మత్తె రవి, మంగినేని శ్రీను, గుర్రం రాంబాబు, వెన్నెల వెంకటేశ్వరరావు, ఎం. పాపారావు, బివిరావ్, తోట సీతయ్య తదరతులు పాల్గొన్నారు.

చర్చిలకు అరటి గెలలు

గుడివాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపువలన నేడు కృష్ణాడెల్టా పరివాహక ప్రాంత రైతులు సంతోషంగా, సుభిక్షంగా ఉన్నారని ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, టిడిపి నాయకులు పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అన్నారు. ఆదివారం స్థానిక భాస్కర్ థియేటర్ వెనుకగల ఫ్రూట్స్ ట్రేడింగ్ కంపెనీలో అరటి కొడాలి సుబ్రహ్మణ్యేశ్వరరావు (చిన్నిబాబు) వితరణతో నందివాడ మండలం తమిరిశ గ్రామంలోని చర్చిలకు అరటిగెలలను బాబ్జీ పంపిణీ చేశారు. అనంతరం గుడివాడ మండలం శేరీగొల్వేపల్లి గ్రామంలోని 100 కుటుంబాలకు కేకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలడుగు ధర్మపాల్(బుజ్జి), జోగా బాలకృష్ణ, కాశీ ప్రసాద్, కర్రా గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తులు

కైకలూరు : స్థానిక వెలమపేటలో ఉన్న ఎయిమ్ ఫర్‌సేవా అనాధాశ్రమంలోని చిన్నారులకు కాట్రగడ్డ అనిల్ కుమార్ దుస్తులు పంపిణీ చేశారు. ఏలూరు రోడ్డులో ఉన్న అయప్ప ఆలయంలో అక్టోబరు 7 నుంచి జనవరి 8 వరకు దాతల సహకారంతో అయ్యప్ప మాలాదారులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆఖరి రోజు సందర్భంగా ఆదివారం చిన్నారులకు భోజనం పెట్టి కాట్రగడ్డ ఆర్థిక సాయంతో బట్టలు పంపిణీ చేశారు.

మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కృషి

ఏపి మత్స్యకార సహకార సంఘాల చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి

ప్రజాశక్తి - అవనిగడ్డ:

మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుముఖంగా ఉన్నారని, త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తవుతుందని ఏపి మత్స్యకార సహకార సంఘాల చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి పేర్కొన్నారు. ఆదివారం అవనిగడ్డకు విచ్చేసిన ఆయన ఆర్అండ్‌బి అతిథిగృహంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల తీరప్రాంతం ఉందని, 9 జిల్లాల్లో మెరైన్ ఫిషరీస్, నాలుగు జిల్లాల్లో ఇన్‌లాండ్ ఫిషరీస్ వృత్తి కొనసాగుతుందన్నారు. సాంప్రదాయ మత్స్యకారులు 13జిల్లాల్లో 2600సొసైటీలు ఉన్నాయని, అవి నాలుగు రకాలుగా విధులు నిర్వహిస్తున్నాయన్నారు. మెరైన్, ఇన్‌లాండ్, మార్కెటింగ్, మహిళా సొసైటీలుగా పనిచేస్తున్నాయని, వీటి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీరికి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆప్కాబ్ చైర్మన్ పదవిని తనకు కట్టబెట్టారన్నారు. బాధ్యతతో తమ జాతికి పనిచేయటం కోసం తనపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి ఈ పదవిని కట్టబెట్టినట్లు పేర్కొన్నారు. నవంబరు 21న విజయవాడ తుమ్మపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ మత్స్యకారుల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అందులో ముఖ్యంగా 50సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పెన్షన్ ఇచ్చేందుకు అంగీకరించారని, మత్స్యకారులకు ఇళ్ల నిర్మాణానికి రూ.1.50లక్షలతోపాటు అదనంగా మరో రూ.37వేలు పిఎవై పథకం కింద అందజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మత్స్యకారులను ఎస్‌టి జాబితాల్లో చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేయించటంతోపాటు పార్లమెంటుకు పంపనున్నట్లు తెలిపారని, తమ ప్రతినిధులు ముఖ్యమంత్రితో చర్చిస్తున్నందున త్వరలోనే అది ఫలిస్తుందన్నారు. ఏ ప్రకృతి ఉపద్రవం సంభవించినా దానికి గురయ్యేది మత్స్యకారులేనని, అన్ని రకాల వెనుకబాటుతనంతో మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంటేనే మత్స్యకారుల సమస్యలు పరిష్కారమవుతాయని, మత్స్యకారుల గురించి ఆలోచించటమేకాక మొట్టమొదటి తమ సమావేశానికి వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని కొనియాడారు. అదే విధంగా ఆయిల్ సబ్సిడిని కూడా పెంచవల్సిందిగా కోరామని, నెలకు 300లీటర్ల నుంచి 450లీటర్లకు, మెకనైజ్డ్ బోట్లకు 4500లీటర్లకు పెంచాలని కోరుతూ 2002 తర్వాత రిజిస్టర్ చేసుకున్న 1.10లక్షల బోట్లకు సబ్సిడి పెంచటం ద్వారా మరో రూ.25కోట్ల బారం పడుతుందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి తమకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నగేష్‌బాబు, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగరమేష్, రాష్ట్ర కోశాధికారి సిహెచ్.గురుమూర్తి, జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెదసింగు పూర్ణ, రాష్ట్ర కార్యదర్శి సైకం రాణాప్రతాప్, జాతీయ మత్స్యకారుల సంఘం సలహాదారు కె.వి.వి.ప్రసాదరావు, జిల్లా సొసైటి డైరెక్టర్ మోకా విష్ణువర్ధనరావు, లకనం నాగాంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ దీక్షలో భాగంగా బైక్ ర్యాలీ

గుడివాడ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ నుండి 2018 జనవరి 8వ తేదీ వరకు స్వచ్ఛ కృష్ణాజిల్లా 21 రోజుల ఆత్మగౌరవ దీక్షలో భాగంగా 13వ రోజు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం గుడివాడ మండలం మల్లాయిపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద బైక్ ర్యాలీను సర్పంచ్ సాబేరుల్లా బేగ్ ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి ఎం.జగన్మోహనరావు, వార్డు సభ్యులు జోగి సాంబశివరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెదపారుపూడి : మహిళా ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా బైక్‌ర్యాలీ, గాలిపటాలు, ఎగిరే బెలూన్‌లో క్యాండిల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పి సిఇఒ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ప్రతిష్టాత్మంగా ఈకార్యక్రమం నిర్వహిస్తు చేయడం, కట్టిన మరుగుదొడ్లను ఉపయోగించేందుకు కృషి చేయాలని సూచించారు. 19 గ్రామాల్లో బైక్ ర్యాలీలు, విద్యార్థులతో మరుగుదొడ్డి వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి కాజా విజయలక్ష్మీ, జడ్‌పిటిసి మూల్పూరి హరీష, ఎంపిడిఒ బి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ రోహిత్‌కుమార్, ఎంఇఒ నిమ్మగడ్డ సింహాద్రి, పిఆర్ఎఇ ఆర్.రాఘవులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలు



గంపలగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

తిరువూరు : ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా 12వ రోజు మండలంలో, తిరువూరు నగర పంచాయతీలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. మరుగుదొడ్లు ఉపయోగించుకోండి... బహిరంగ మల విసర్జనకు స్వస్తిపలకండి, రోగాలకు దూరంగా ఉండం డంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణం లో కమీషనర్ జి.రఘుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, ఉద్యోగులు వెంకట్రావు, సంతోష్, సుబ్రహ్మణ్యం, హరీష్, పారిశుధ్య సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామాలలో ఆయా విఆర్‌ఓలు, సర్పం చ్‌లు, గ్రామస్తులు ర్యాలీలో పాల్గొన్నారు.

గంపలగూడెం : ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపిపి కోటగిరి శ్రీనివాసరావు మాట్లా డుతూ పరిశుభ్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డి.వి.కృష్ణా రావు, ఈవోపిఆర్‌డి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ నాగేశ్వర రావు, డిసిఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, సర్పంచ్ కె.విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అయితే అధికారులు, ప్రజాప్రతినిధులు బైక్‌ర్యాలీని మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభించినట్లు ఫొటోలు దిగిన తర్వాత వెళ్లిపోవడంతో ర్యాలీ ఆగిపోయిం ది. వారం రోజులు క్రితం నిర్వహించిన ర్యాలీలో కూడా ప్రారంభ సూచికంగా జెండా ఊపిన అధికా రులు, ప్రజాప్రతినిధులు తప్పుకోవడంతో కేవలం విద్యార్థులు మాత్రమే ర్యాలీ నిర్వహించారు. ఈ విధంగా మొక్కుబడి కార్యక్రమాలు చేయడంవల్ల ప్రజలలో ఏమేరకు అవగాహన కలుగుతుందని పలువురు ప్రశ్నిస్తు న్నారు. అధికారులు కార్యాల యాలలో పనిమానుకొని మొక్కుబడి కార్యక్రమం నిర్వహించడం వల్ల కార్యాలయానికి వచ్చే ప్రజలు పనులుకాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ముసునూరు: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండల కేంద్రమైన స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి రాజకీయ నాయకులు, అధికారులు బైకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిలుకూరి వెంకటేశ్వ రరావు, నూజివీడు నియోజక వర్గ తెదేపా నాయకులు అట్లూరి రమేష్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు గద్దే రఘుబాబు, మెదరమేట్ల సురేంద్ర, సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు, ఈఒపిఆర్‌డి పి.శంకరరావు, పంచాయితీ కార్యదర్శులు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: ఆత్మగౌరవ దీక్ష 13వ రోజు కార్యక్ర మంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మించి వినియోగించు కోవాలని మండల తెలుగుదేశం అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు. మరుగుదొడ్డిని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మహిళల ఆత్మగౌరవాన్ని కా పాడాలని బైక్ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ అంజిరెడ్డి, వెంకటేశ్వరరావు, కిరణ్, ఉదయ్, శేఖర్ పాల్గొన్నారు.

జి.కొండూరు : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా పంచాయతీ కార్యద ర్శులు, సర్పంచ్‌లు ఆదివారం బైక్ ర్యాలీలు నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి ఎంపి డిఒ లక్ష్మీకుమారి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పజ్జూరు అంజన, తహశీల్దార్ సుధారాణి, ఈవోపిఆర్‌డి ప్రసాద్, ఎపిఎం వెంకటేశ్వరరావు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.






తిరువూరు, ముసునూరు, జి.కొండూరు మండలాల్లో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవ నాయకులు

యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

నూజివీడు: భారతీయ యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను నూజివీడు నియోజకవర్గ యాదవ నాయకులు ఆదివారం ఆవిష్కరిం చారు. స్థానిక హనుమాన్‌జంక్షన్ రోడ్డులోని యాదవ సంఘం కార్యాలయంలో అఖిల భారత మహాసభ వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన ఈకార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ అధ్యక్షులు నక్కనబోయిన మురళీకృష్ణ, నూజి వీడు పట్టణ అధ్యక్షులు కొలుసు వెంకట రవికుమార్ యూత్ అధ్యక్షులు కొలుసు శివబాబు, కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి మాగంటి శ్రీను యాదవ్, గరికపూడి నాగమల్లి కుమార్, నూజివీడు మండల అధ్యక్షుడు గుండబోయిన లక్ష్మణరావు, నార్ని శోభనాద్రి, యనమదల బాబు, బోనుబోయిన రాంబాబు, ముసునూరు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జన్మభూమి సభలు

ఆగిరిపల్లి: ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఆగిరిపల్లి మండలంలో జనవరి 2 నుండి 11వ తేదీ వరకు 25 గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తామని మండల అభివృద్ధి అధికారిణి గౌసియా బేగం తెలిపారు. 2వ తేదీన అడవినెక్కలం, గొల్లగూడెం, కనసానపల్లి, 3వ తేదీన పోతవరప్పాడు, తోటపల్లి, చినాగిరిపల్లి, 4వ తేదీన కొమ్మూరు, సూరవరం, కృష్ణవరం, 5వ తేదీన సగ్గూరు, నరసింగపాలెం, అమ్మవారిగూడెం, 6వ తేదీన వట్టిగుడి పాడు, ఈదులగూడెం, కలటూరు, 8వ తేదీన వడ్లమాను, చొప్పరమెట్ల, బొద్దనపల్లి, 9వ తేదీన ఈదర, సీతారాం పురం, కొత్తఈదర, 10వ తేదీన ఎస్.ఎ.పేట, పిన్నమరెడ్డి పల్లి, నూగొండపల్లి, 11వ తేదీన ఆగిరిపల్లి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి మా ఊరు ఐదవ విడత కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

చాట్రాయి : జన్మభూమి సభలను విజయవంతం చేయడానికి ప్రజలు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి బి.ప్రసాదరావు కోరారు. ఆదివారం చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులతో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జన్మభూమి యొక్క ప్రాధాన్య తను వివరించారు. ఎంపిడిఒ వి.వెంకట రమణ, తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల కార్యవర్గ సమావేశం

తిరువూరు : బిసి కార్పోరేషన్ రుణాలలో విశ్వ బ్రాహ్మణులకు అన్యాయం జరుగుతుందని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఆర్.కె.చారి ఆరోపిం చారు. స్థానిక గీతమ్స్ హైస్కూల్‌లో ఆదివారం సంఘం మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన చారి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వినియోగిం చుకోవాలంటే రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. విశ్వ బ్రాహ్మణులకు పార్టీల రంగు అంటకట్ట కుండా పథకాలు, రుణాలు అందజేయాలన్నారు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడివున్న విశ్వబ్రహ్మణల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ నామి నేటెడ్ పదవులలో కూడా తమకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నేతలు చామర్తి రాంబాబు, సుతారి దుర్గాప్రసాద్, రామడుగు వెంకటేశ్వర రావు, కుమార్ రాజా, పుల్లాచారి, శ్రీనివాసాచారి, వెంకటా చారి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

మౌజన్ హత్యకు నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి-తిరువూరు

రాజమండ్రిలో నూరాని మసీదులో జరిగిన మౌజాన్ హత్య చేసిన దోషులను గుర్తించి కఠినంగా శిక్షిం చాలని, మత సామరస్యం వర్ధిల్లాలని కోరుతూ ముస్లీం సోదరులు ఆదివారం తిరువూరు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మత విధ్వేషాలు రెచ్చగొట్టేందుకు మతోన్మాదులు ఇటువంటి దారుణానికి పాల్పడ్డారని జామీయా మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ హేస్సేన్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే హత్య చేసిన వారిని అరెస్టు చేయాలన్నారు.

నూతన డిజిపిని కలిసిన అట్లూరి

ప్రజాశక్తి-నూజివీడు

ఆంధ్రప్రదేశ్ నూతన డిజిపిగా నియమితులైన ఎం.మాల కొండయ్యను అట్లూరి రమేష్ ఛారిట బుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రమేష్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం డిజిపికి నూతన సంవత్సర శు భాకాంక్షలు అందజేశారు.



డిజిపిని అభినందిస్తున్న అట్లూరి రమేష్

ఆంగ్లభాషపై ప్రాథమిక అవగాహన పరీక్ష

తిరువూరు : స్థానిక విన్నర్స్ పోలీస్ శిక్షణాకేంద్రంలో ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అభ్య ర్థులకు ఉపయోగపడేందుకు ఆంగ్ల భాషపై ప్రాథమిక అవగాహన పరీక్షను నిర్వహిం చారు. వివిధ ప్రాం తాల నుండి మొత్తం 60 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వివిధ పోటీ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి ఉద్యోగం పొందాలంటే ఆంగ్లభాషపై కూడా పట్టకలిగివుండాలనే ఉద్దేశ్యంతో ఈపరీక్ష నిర్వహిం చినట్లు సంఘం అధ్యక్షులు ఎం.రాంప్రదీప్ వెల్లడించారు. ఈసందర్భంగా విజేతలకు ప్రోత్సాహక బహు మతులం దజేశారు. ఈకార్యక్రమంలో సంఘ ప్రతినిధులు చింతా అప్పారావు, నిర్వాహకులు జి.రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

జన్మభూమి సభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ముసునూరు

జనవరి 2 వతేది నుండి జరిగే జన్మభూమి మా ఊరు గ్రామ సభలను జయప్రదం చేయాలని జడ్పిటిసి చిలుకూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్‌లకు ,ఎంపిటిసిలకు, అధికారులకు జన్మభూమి సభల వివరాలను తెలియజేశారు. ఇదే సమయంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రేగుల గోపాలకృష్ణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అందరూ కలిసి మండలంలోని 16 గ్రామాల్లో నీటి ఎద్దడి తీవంగ్రా ఎదుర్కొంటున్నామని, ఏ చెరువులోను చుక్కనీరు లేక పశువులు, మేకలు, గొర్రెలు అల్లాడి పోతున్నాయాని అన్నారు. గత వారం రోజులు నుంచి పంచాయతీ బోర్ల నుంచి నీరు కూడా రావడంలేదని, సాగర్ జలాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎంపిపి మల్లిపెద్ది విజయ, ఎంపిడిఒ కె.పార్థసారథి, తహశీల్దార్ కె.బి.సీతారామ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి పి.శంకర రావు, ఆర్ఐ మరియన్న, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిపి, జడ్పిటిసిలకు వినతపత్రం
అందచేస్తున్న సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రేగుల తదితరులు

జన్మభూమి సభలను జయప్రదం చేయాలి : కొల్లు

ప్రజాశక్తి - మచిలీపట్నం

జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులతో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 2 నుండి 11వ తేదీ వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిందని తెలిపారు. ఈ జన్మభూమిలో ప్రజలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లస్థలాలు మంజూరుచేస్తారని తెలిపారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ ప్రజలకు అనేక పథకాలను ఏర్పాటుచేశామని తెలిపారు. జడ్‌పిటిసి లంకె నారాయణప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండుగలా నిర్వహించుకోవాలని బందరు ఆర్‌డిఒ ఉదయభాస్కర్ సూచించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి జరిగే గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తయారుచేయాలని, ఆ గ్రామాన్ని పండుగ శోభ ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని, గ్రామంలో సమస్యలను అధికారులు గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేయాలని, గతంలో జన్మభూమి ద్వారా అందిన అర్జీలను, సమస్యలను ఇప్పటికే పరిష్కరించాలని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సునీతాశర్మ అధ్యక్షతవహించగా ఎంపిపి బండే నాగవెంకట కనకదుర్గ, జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, తహశీల్దార్ బి.ఆశయ్య, టిడిపి నాయకులు బచ్చు వెంకటనాథప్రసాద్, యాసం చిట్టిబాబు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ఇఒలు, విఆర్ఒలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అవనిగడ్డ:

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2018 యుటిఎఫ్ క్యాలెండర్‌ను శనివారం సాయంత్రం ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. బుద్ధప్రసాద్ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పాల్గొని ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శివకోటేశ్వరరావు, జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - అవనిగడ్డ:

మూడు రోజుల నుంచి అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న సెకండరీ పాఠశాలల సెంట్రల్‌జోన్ 81వ గ్రిగ్ మెమోరియల్ ఆటలపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. జనసేన నాయకులు, న్యాయవాది రాయపూడి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన కార్యకర్తలు పాలుపంచుకున్నారు.

ఆత్మగౌరవ దీక్షలో భాగంగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - చల్లపల్లి:

ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ఆదివారం తెల్లవారు జామున చల్లపల్లిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛ కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. చల్లపల్లి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటరులో కొవ్వొత్తులను వెలిగించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కోలాట ప్రదర్శన, కార్టూన్‌లను ప్రదర్శించి గాలి పటాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు), జడ్పిటిసి పి.కృష్ణకుమారి, సర్పంచ్ కట్టా పద్మావతి, ఎంపిడిఒ పి.వెంకటేశ్వరరావు, స్వచ్ఛ సారథులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి, పంచాయతీ కార్యదర్శి బొల్లినేని ప్రసాద్, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

కిటకిటలాడుతున్న బేకరీ షాపులు

ప్రజాశక్తి - పెడన

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పెడన పట్టణంలో పూలకొట్లు, బేకరీ, స్వీట్‌షాపులు కిటకిటలాడాయి. పట్టణ, మండల పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రంగ వల్లులు వేస్తున్నారు.

1146వ రోజుకు స్వచ్ఛ చల్లపల్లి

ప్రజాశక్తి - చల్లపల్లి:

స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం ఆదివారానికి 1146వ రోజుకు చేరింది. ఆదివారం తెల్లవారుజామున స్వచ్ఛ కార్యకర్తలు చల్లపల్లి ప్రధాన సెంటరులోని రోడ్ల ఇరువైపులా ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి, సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్ధనపూడి మధు, 80మంది స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

8 నుంచి సిపిఐ జాతీయ సమావేశాలు

ప్రజాశక్తి - మచిలీపట్నం

జనవరి 8, 9, 10 తేదీల్లో విజయవాడలో జరిగే సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మోదుమూడి రామారావు కోరారు. స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తేదీ విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శులు సురవరం సుధాకరరెడ్డి, డి.రాజా, కె.నారాయణ, అమర్‌జిత్‌కేర్, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారన్నారు. నియోజకవర్గ కార్యదర్శి జంపాన వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, కరపాటి సత్యనారాయణ, టి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

అవనిగడ్డ: వ్యక్తుల్లో మార్పువస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక కృష్ణా, గుంటూరు జిల్లాల అధ్యక్షుడు ఎస్.నాగరాజు సూచించారు. మన అవనిగడ్డ బృందం ఆధ్వర్యంలో గ్రామ పరిపాలన, అవగాహన సదస్సును ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మనటివి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి 40శాతం ఈ దేశంలో చదువురానివారున్నారని, సమాజంలో చట్టాలుచేసినంత మాత్రాన అవి అమలుకావన్నారు. కింది వరకు ప్రజలకు అవి అర్థమయినప్పుడే అమలు సాధ్యమని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా వ్యక్తుల్లో, పౌరుల్లో మార్పు రావాలని పరిపాలనలో మార్పు రావడం అంటే ఆ పాలన ప్రజలకు చేరువయినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. అది ప్రత్యక్షంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల మధ్యన కనబడుతుందని సూచించారు. ప్రజల్లో చైతన్యం రానంతకాలం ప్రజాస్వామ్య పాలన సజావుగా సాగదన్నారు.ఈ సందర్భంగా గ్రామ అధికారాలపై పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, పౌరులు అభిప్రాయాలను వెల్లడించారు. సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా నాయకులు ఎ.బాలాజీరెడ్డి, మన అవనిగడ్డ బృందం సభ్యులు ఆది అశోక్, గుడివాక శేషబాబు, ఇమ్మిడిశెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీలు

అవనిగడ్డ: వ్యాయామ ఉపాధ్యాయుడిగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి వేలాది మంది క్రీడాకారులను తయారుచేసిన పిఇటి కె.ఎస్.వి.ప్రసాద్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, ఎ.ఎస్.రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ప్రసాద్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను సన్మానిస్తూ వారు ఉపన్యసించారు. ప్రసాద్ పిఇటిగా విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ఎంతగానో కృషి చేశారని, ఆయన కృషితోనే ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడాకారులుగా కొనసాగారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ దంపతులను దుశ్శలువలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ కొండూరు బాలశెట్టి, జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంత నగేష్‌బాబు, ఎంపిపి బండే నాగవెంకట కనకదుర్గ, జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఆ సంఘం రాష్ట్ర సలహాదారు కె.కె.వి.ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.పద్మరాణి, మాజీ హెచ్ఎం సిహెచ్.ఎస్.ఆర్.కె.ప్రసాద్, మచిలీపట్నం రాంజీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు టి.టి.వి.ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సనకా నాగమునీశ్వరరావు, గుడ్లవల్లేరు ఎంఇఒ శంకరానంద్, ఎంపిటిసి గాజుల మురళీకృష్ణ, వ్యాయామోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మత్తి హరగోపాల్, కార్యదర్శి వాకా నాగరాజు, పిఇటిలు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై బుద్ధప్రసాద్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - చల్లపల్లి:

చల్లపల్లిలో ప్రజల చిరకాల స్వప్నమైన రైతుబజారు ఏర్పాటుకు నిధులు మంజూరు కావడంపట్ల ప్రజాప్రతినిధులు, టిడిపి నేతలు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్‌పార్కులో జరిగిన విలేకర్ల సమావేశంలో చల్లపల్లి మండల టిడిపి అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జడ్పిటిసి పైడిపాముల కృష్ణకుమారి, సర్పంచ్ కట్టా పద్మావతి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, డిసి చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లపల్లిలో సంతమార్కెట్ ప్రాంగణంలో రైతుబజారు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించగా ఇందుకోసం రూ.35లక్షలు కేటాయిస్తూ మార్కెటింగ్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి శామ్యూల్ ఆనంద్‌కుమార్ ఉత్తర్వులు ఇవ్వడం సంతోషకరమన్నారు. రైతుబజారు ఏర్పాటుకు ఇదో ముందడుగన్నారు. నిధుల మంజూరుకు కృషిచేసి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్న ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి - అవనిగడ్డ:

సెకండరీ పాఠశాలల సెంట్రల్ జోన్ 81వ గ్రిగ్ మోమెరియల్ క్రీడల, ఆటలపోటీలు ఆదివారంతో ముగిశాయి. మూడు రోజులపాటు అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఉత్తేజకరంగా సాగిన ఈ పోటీలను పురప్రజలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు ఎంతో ఆసక్తికరంగా తిలకించారు. పండుగ వాతావరణాన్ని మైమరపించే విధంగా ఈ పోటీలు సాగాయి. ఆదివారం అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో ఒవరాల్ ఛాంపియన్‌గా కాటూరు జడ్పి ఉన్నత పాఠశాల నిలిచింది. సీనియర్ విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్‌గా మేడూరు జడ్పి పాఠశాలకు చెందిన ఎం.బిదులత నిలిచింది. 800మీటర్లు, 1500మీటర్లు, 3వేల మీటర్ల పరుగుపందెంలో బిందులత ప్రథమస్థానం సాధించింది. జూనియర్స్ విభాగంలో విజయవాడకు చెందిన వివేకానంద సెంటనరీ హైస్కూలు విద్యార్థిని కె.మీనాక్షి ఛాంపియన్‌గా నిలవగా ఈమె 600, 400మీటర్లు, లాంగ్‌జంపులో ప్రథమస్థానం సాధించింది. సీనియర్స్ విభాగంలో ఒవరాల్ ఛాంపియన్‌గా కాటూరు జడ్పి ఉన్నత పాఠశాల బాలికలు నిలవగా జూనియర్స్ విభాగంలో కూడా కాటూరు జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఒవరాల్ ఛాంపియన్స్‌గా నిలిచారు. ఈ పోటీలను మూడురోజులపాటు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మత్తి హరగోపాల్, కార్యదర్శి వాకా నాగరాజు, పిఇటిలు జె.గోపాల్, కె.ఎస్.వి.ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

వైసిపి నాయకుల వ్యాఖ్యలకు టిడిపి ఖండన

ప్రజాశక్తి - మచిలీపట్నం

రాజమహేంద్రవరంలోని నూరాని మసీదులో మౌజన్ మహమ్మద్ ఫరూక్ హత్య కేసులో ప్రభుత్వం స్పందించడం లేదని, టిడిపి హయాంలో మైనారిటీలకు రక్షణ కరువైందని వైసిపి పట్టణ కన్వీనర్ షేక్ సిలార్‌దాదా వ్యాఖ్యానించడాన్ని టిడిపి నాయకులు షేక్ మౌలాలి, మహమ్మద్ సులేమాన్ తీవ్రంగా ఖండించారు. మత, శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో కేసుల ఛేదనలో అత్యుత్తమైన నైపుణ్యాలు కనబరిచే 70 మంది దర్యాప్తు అధికారులను బృందాలుగా ఏర్పాటుచేసి బాధ్యతలు అప్పగించారని, ఉపముఖ్యమంత్రి చినరాజప్ప కేసును సమీక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేశారన్నారు. మైనారిటీల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైసిపి నాయకులు బురదజల్లే కార్యక్రమాలను మానుకోవాలన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి.ఇలియాస్ పాషా, కోఆప్షన్ సభ్యులు బాషు, ఆసుపత్రి డైరెక్టర్ అబ్దుల్ అజీమ్, మైనారిటీ అధ్యక్షులు సొదీ ఖాజా, బాజాని, రఫీ, ఖదీర్ తదతరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - నాగాయలంక:

నాగాయలంక మండలంలోని అధికారులు, రాజకీయ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు 2018 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యువత, చిన్నారులు, అన్ని వర్గాల ప్రజలు 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి సజ్జా గోపాలకృష్ణ, సర్పంచ్ శీలి రాము, ఎఎంసి చైర్మన్ మండవ బాలవర్ధిరావు, మండల నాయకులు జి.కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు మోకా బుచ్చిబాబు, సర్పంచులు మండలి ఉదయభాస్కర్, దాసి జీవరత్నం, భోగాది రమాదేవి, కోలా పద్మావతితోపాటు పలువురు నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి సింహాద్రి రమేష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడవకొల్లు నరసింహారావు, మండల అధ్యక్షులు బోగాది వెంకటశేషగిరిరావు, రైతు విభాగం నాయకులు బీసాబత్తిన ప్రసాద్, మండల ప్రచారకమిటీ అధ్యక్షులు మత్తి వెంకటనారాయణ (చిన్నా), వైసిపి జిల్లా జాయింట్ సెక్రటరీ కోట సాయిబాబుతోపాటు పలువురు నాయకులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ప్రజాశక్తి
నందిగామ 11
సోమవారం 1 జనవరి 2018

తాగి వాహనం నడిపితే .. జైలుఖాయం

ప్రజాశక్తి - నందిగామ

తాగ వద్దురా.. తాగి బండి తోలవద్దురా.. అని మొత్తుకొంటున్నా మందు బాబులకు తలకెక్కటం లేదు.. ఫుల్లుగా తాగుతున్నారు.. రయ్యిరయ్యిన బళ్లు తోలుతున్నారు.. ఇంకేముంది నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు ... కొందరు గాయాలపాలవుతుంటే.. మరి కొందరి ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి... ఒకరు చేసే తప్పుకు .. ఎన్నో కుటుంబాలు అనాధలవుతున్నాయి.

మద్యం తాగి వాహనాలు నడుపుతుండటంతో దైనందిన జీవితంలో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణలో బాగంగా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై దృష్టి సారిస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టి మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేస్తున్నారు. కేసులు, జరిమానాలకే పరిమితం కాకుండా కోర్టులో హాజరుపరుస్తుండటంతో న్యాయమూర్తులు జైలు శిక్షలు కూడా విధిస్తున్నారు. నందిగామ నియోజకవర్గంలోని 65వ నెంబర్ జాతీయ రహదారితో పాటు నందిగామ, కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు మండలాలల్లో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలోనే వందల సంఖ్యలో ప్రమాదాలు కూడా చోటుచేసుకొంటున్నాయి.

నందిగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సంవత్సర కాలంలో కాలంలో సుమారు


డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పరీక్ష చేస్తున్న పోలీసులు

రు 1050 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా రూ. 12,07,700లు జరిమానాలు విధించినట్లు లెక్కలు చెబుతున్నాయి. వాటిలో నందిగామ మండలంలో 526 కేసులు నమోదవగా, వీరులపాడు మండలంలో 107 కేసులు, కంచికచర్ల మండలంలో 158 కేసులు, చందర్లపాడు మండలంలో 128 కేసులు నమోదయ్యాయి. అంతే కాకుండా ఈ కేసుల్లో ప్రతి నిత్య ం రోజుకు ఐదాగురికి జైలు శిక్షలు పడుతూనే ఉన్నాయి.

పట్టుబడితే జైలుకే

వాహనదారులు మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే మూడు నుంచి వారం రోజుల పాటు ఊసలు లెక్కపెట్టాల్సిందే. ప్రతి పోలీస్ స్టేషన్‌కు గతనంలోనే బ్రీఫ్ఎన్‌లైజర్లు అందజేయగా, లేనిచోట కొనుగోలు చేసుకోవాలని కూడా ఉన్నతాధికారులు ఆయా స్టేషన్ ఎస్సైలకు ఆదేశాలు సైతం వచ్చాయి. దీంతో తరచూ తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదుచేస్తున్నారు. ఆ తరువాత కోర్టులో హాజరు పరుచగా న్యాయమూర్తులు వెంటనే రిమాండ్‌కు ఆదేశిస్తున్నారు. ఈ విధానంతో కొంత మంది వాహన చోదకులు మద్యం త్రాగి వాహనాలు నడిపేందుకు కూడా వెనకడుగు వేస్తున్నారు, ఇంకా కొందరు నిర్లక్ష్య దోరణిలో ఉన్నప్పటికీ వారిలో కూడా మార్పు తీసుకు వచ్చేలా కృషిచేస్తామని పోలీస్ అధికారులు అంటున్నారు.

నూతన సంవత్సరంలో యథేచ్ఛగా మద్యం విక్రయాలు

నందిగామ పట్టణంతో పాటు నాలుగు మండలాల్లోని ఆయా గ్రామాల్లో రహదారుల ప్రక్కనే యథేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. రోడ్డు ప్రక్కనే దుఖాణాలు నడుస్తుండటంతో మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే ఆరోపణలు సైతం నెలకొన్నాయి.

పూర్తి స్థాయిలో మార్పుకు కృషి :

రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించి మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని నందిగామ డిఎస్‌పి టి.రాధేష్ మురళీ అంటున్నారు. కేసులు నమోదు చేయటంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని, అయినా కొంతమంది నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని, కఠిన చర్యలు తీసుకోనైనా సరే పూర్తి స్థాయిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని అంటున్నారు.


కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ ఉమామహేశ్వరరావు

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

వత్సవాయి : గ్రామాల్లో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు అన్నారు. మండలంలోని మంగొల్లు గ్రామంలో కోడి పందాలు నిర్వహించే నిర్వాహకులను ముందస్థుగా పిలిపించి వారికి హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు ఆడిస్తే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాత్రి వేళల్లో పది గంటల నుండి అర్థరాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి పట్టుబడ్డ వ్యక్తుల వాహనాలను స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

రూ. 8 లక్షల ఆర్థిక సాయం

చందర్లపాడు : మండలంలోని గుడిమెట్ల గ్రామంలో బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న కార్లదాసుకు సిఎం సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.8 లక్షలు చెక్‌ను ఆదివారం ఎమ్మెల్యే సౌమ్య అందజేశారు. చందర్లపాడు మండల టిడిపి నాయకులు కోట వీరబాబు, జడ్‌ఫిటిసి వాసిరెడ్డి ప్రసాద్, చందర్లపాడు మండల టిడిపి అధ్యక్షులు మేకల సుధాకర్, నందిగామ ఎఎంసి ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కంచికచర్ల జడ్‌పిటిసి కోగంటి బాబు, వీరులపాడు ఎంపిపి పాటిబండ్ల జయపాల్, కంచికచర్ల ఎంపిపి వేల్పుల ప్రశాంతి, నాగవరపు రాజు, ఎంపిటిసి బొందల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కంచికచర్లలో ఆత్మగౌరవ ర్యాలీ

కంచికచర్ల : జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఆత్మగౌరవ దీక్షల కార్యక్రమాలు కంచికచర్లలో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మరుగుదొడ్ల వాడకం, పరిసరాల పరిశుభ్రత, చెట్ల పెంపకం లాంటి అంశాలపై ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఆదివారం కంచికచర్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జడ్‌పిటిసి కోగంటి బాబు జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఎస్ఐ సందీఫ్, ఎంపిడిఓ వై.పిచ్చిరెడ్డి, గ్రామ కార్యదర్శి బ్రహ్మం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నరసింహారావు, భూషణం, రామారావు తదితరులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారుల కృషి అవసరం

కంచికచర్ల : గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కునికినపాడు గ్రామా నికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు భండారు పల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే సౌమ్యను కలిసి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గ్రామంలో అబివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అర్హత కల్గిన వారికి ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞని చేశారు. జడ్‌పిటిసి కోగంటి బాబు, ఎఎంసి ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శివశంకరరావు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సిఐ ఎఎన్ఎన్ మూర్తి

కంచికచర్ల : సమాజంలో మంచిని ప్రేరేపించే విధంగా యువత చెడు అలవాట్లకు దూరమై క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని నందిగామ రూరల్ సిఐ ఎఎన్ఎన్ మూర్తి అన్నారు. బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాలుర అండర్ 19 కబడ్డీ పోటీలను ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సిఐ ఎఎన్ఎన్‌మూర్తి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం, సంక్రాంతి లాంటి పర్వదిన సమయాల్లో యువత చెడు అలవాట్లకు గురి కాకుండా ఇలాంటి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వటం అభినందనీయం అని అన్నారు. క్రీడల వల్ల యువకుల్లో మానసిక ఉల్లాసానికి దోహద పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కులం, మతం ప్రాంతం అనే బేధాలు లేకుండా ఐక్యమత్యంగా ఉండి ఇలాంటి సంస్కృతి పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం కొద్ది సేపు కబడ్డీ పోటీలను సిఐ తిలకించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సందీఫ్, బహుజన స్టూడెంట్స్ యూనియన్ నాయకులు గద్దె ఉదయకిరణ్, కర్రి విష్ణు, అమర్లపూడి యోహన్, బిక్షాలు, రాజ్‌కుమార్, నవీణ్‌కుమార్, సాయి చరణ్, నీలాంబరం తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు సీనియర్స్ విభాగంలో బహుజన స్టూడెంట్స్ యూనియన్ టీమ్, గౌతమి స్కూలు టీమ్‌పై విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

జాతీయ సమైక్య నాటకోత్సవాల్లో చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ

2017, డిసెంబరు 30వ తేదీన విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన జాతీయ సమైఖ్య నాటకోత్సవం, హానర్ బుక్ ఆఫ్ వరల్డు రికార్డ్స్ వారు నిర్వహించిన కూచిపూడి నాట్య పోటీల్లో నందిగామకు చెందిన శ్రీ నటరాజ నాట్య కళా మండలి తరపున చిన్నారులు మంచి ప్రతిభ కనపర్చటంతో ప్రోత్సాహక ప్రశంసాపత్రాలు, షీల్డు అందుకున్నారు. శ్రీ నటరాజ నాట్య కళా మండలి గురువు తోట వెంకట నిర్మల, నందిగామ పట్టణానికి చెందిన ఆకుల నాగసాయి ప్రసన్న, బొడ్డు జాహ్నవి, కొత్తాకుల యశ్వస్వి, దుద్దుకూరు రూపాశ్రీ, యర్రంరెడ్డి శ్రీహరిత, ఆకుల ప్రజ్ఞ, బండ్లమూడి ఉజ్వలు కూచిపూడి నాట్యం చేసి ప్రేక్షకులను మైమరిపించారు. పలుకే బంగారు మాయనే అనే జానపద గేయానికి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలకు హానర్ బుక్ ఆఫ్ వరల్డు రికార్డ్స్, జాతీయ సమైఖ్య నాటకోత్సవం వారు ప్రశంసాపత్రం, షీల్డు అందజేశారు. మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి బి.ఆర్. తులసీరావు, నిర్వాహకులు లయన్ డా.కెవి. రమణరావు (ప్రెసిడెంట్), భారత్ ఆర్ట్స్ అకాడమి అధ్యక్షురాలు లయన్. లలితారావు, సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత డా.వేదాంతం రాధేశ్యామ్, సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత డా.వేదాందం రామలింగశాస్త్రి, నటులు, గేయ రచయిత శ్రీపాద జిత్‌మోహన్ మిత్ర, హానర్ బుక్ ఆఫ్ వరల్డు రికార్డ్స్ సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్ పల్లె శ్రీనివాసనాయుడు, సినీ నటుడు కిరణ్ పలువురు ప్రముఖులు, నాటక కళాకారులు పాల్గొని చిన్నారులను అభినందిస్తూ ప్రోత్సహించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనల ద్వారా భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని చిన్నారులను ఆశ్వీరదించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలకు అంతర్జాతీయ, దేశ వ్యాప్తంగా మంచి క్రేజ్ పెరుగుతుందని అన్నారు. కూచిపూడి నృత్యం నేర్చుకోవటానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలని చిన్నారులను ప్రోత్సహించారు.


ప్రశంసాపత్రాలు, షీల్డు అందుకున్న చిన్నారులు

2 నుంచి జన్మభూమి కార్యక్రమాలు

చందర్లపాడు: ఈ నెల 2వ తేదీ నుండి మండలంలో జన్మ భూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చందర్లపాడు ఎంపి డిఓ విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2న గుడిమెట్ల, బొబ్బిళ్లపాడు 3న కొనాయపాలెం, కాంద్రపాడు 4న మునగాలపల్లి, చందర్లపాడు 5న కాసరబాద, పొక్కునూరు 6న కొడవటికల్లు, పున్నవల్లి 8న పోపూరు, కొత్తపాలెం 9న విపరింతలపాడు, ఏటూరు 10న ముప్పాళ్ల, తుర్లపాడు 11న తోటరావులపాడు, చింతలపాడు గ్రామాల్లో జన్మభూమి – మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు.


నూతన సంవత్సర కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

ఇళ్లస్థలాల మంజూరుకు కృషి : ఎమ్మెల్యే

నందిగామ : నందిగామ నియోజకవర్గంలో పని చేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఆదివారం పల్లగిరి గ్రామంలో నరసింహారావు మామిడితోటలో పాత్రికేయుల సమక్షంలో నూతన సంవత్సరం వేడుక కేక్‌ను ఆమె కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయులకు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, డిసి కమిటీ ఛైర్మన్ నెలకుదిటి నాగేశ్వరరావు, సూపర్ బజారు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాటకొండ మల్లిఖార్జునరావు, గ్రంథాలయ సంస్థ డైరెక్టరు రాటకొండ కోటేశ్వరరావు, కంచికచర్ల జడ్‌పిటిసి కోగంటి బాబు, వీరులపాడు ఎంపిపి పాటిబండ్ల జయపాల్, కంచికచర్ల ఎంపిపి వేల్పుల ప్రశాంతి, నాగవరపు రాజు, ఎంపిటిసి బొందల రామకృష్ణ, కోటవీరబాబు, కొత్తా సాంబశివరావు, మేకల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చందర్లపాడు

మండలంలోని పని చేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు చందర్లపాడు మండల సిఐటియు కార్యదర్శి వేల్పుల ఏసోబు ఆదివారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చందర్లపాడు మండలంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికులు, ఆశావర్కర్స్, హమాలీ, ముఠా వర్కర్స్, రిక్షా, ఆటో కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, భవన నిర్మాణ కార్మికులు, విఆర్ఎలు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, విద్యుత్ కార్మికులు, సిఆర్‌పిలు తదితర కార్మికులకు వేల్పుల ఏసోబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

ప్రభుత్వం క్రీడలకోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు సూచించారు. అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన గ్రిగ్ మెమోరియల్ పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు.

క్రీడలకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలి : బిఎన్ఆర్

ప్రజాశక్తి - అవనిగడ్డ:
ప్రభుత్వం క్రీడలకోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు సూచించారు. అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన గ్రిగ్‌మెమోరియల్ ఆటలపోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకోసం రూ.15వేలకోట్లు కేటాయించిందని, బడ్జెట్‌లో 30శాతం విద్యకోసం కేటాయించాల్సి ఉండగా ఈ ఏడాది కేవలం 14శాతం మాత్రమే కేటాయించారన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలంటే ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో అవసరముందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ క్రీడాకారులు తయారవుతారని, కార్పొరేట్ విద్యాలయాల్లో విద్య మార్పులు తప్ప క్రీడలకుగాని, మానసిక ఉల్లాసానికి అవసరం ఉండదన్నారు. ఆటలు శారీరక ధారుడ్యంతో పాటు మానిసక ఉల్లాసానికి, ఉత్తేజానికి దోహదపడతాయని, ఏకాగ్రత పెంచుతాయన్నారు. చదువుతోపాటు ప్రతిభ, శాస్త్రీయ విజ్ఞానం అవసరమని విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలకు కూడా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఇప్పటి వరకు దాతలసాయంతోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అలా కాకుండా ప్రభుత్వమే దీనికి సహకరించాలన్నారు. పిఇటిల సంఖ్య పెంచితే పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణ, ఆటలపట్ల శ్రద్ధపెరుగుతుందన్నారు. రాష్ట్రంలో 1022 పిఇటి పోస్టులు అవసరమన్నారు. ల్యాబ్‌టెక్నిషియన్లు, క్రాఫ్టులు, డ్రాయింగ్ టీచర్లు 1675 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ ఆటల్లో చురుగ్గా ఉంటే చదువుల్లో కూడా చురుగుదనం అబ్బుతుందన్నారు. ఆటలు క్రమశిక్షణకు ఉపయోగపడతాయన్నారు. టీమ్ స్పిరిట్ కూడా పెరుగుతుందన్నారు. క్రీడలతో ప్రతిభ సాధించవచ్చునని, ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఆడపిల్లలు అబలలుగా భావించవద్దని, మీలో ఉన్న శక్తిని బయటకుతీస్తే సింధులాగా ఎదగవచ్చునన్నారు. రాష్ట్రంలో పాఠశాల క్రీడావిధానాలు మార్చుకోవాలని, ప్రతి బాలికల పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ.197కోట్లు, గుంటూరుకు రూ.497కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. రిటైర్డు లెక్చరర్ ఎ.సాంబిరెడ్డి మొదటిస్థానం సాధించిన నలుగురు బాలికలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతి అందజేయగా మొత్తం క్రీడాకారులకు దివి పాలిటెక్నిక్ కళాశాల కరస్పాండెంట్ తీగలపైడి ప్రకాష్, చైర్మన్ యక్కటి సుబ్బారావు రూ.80వేలతో బహుమతులు సమకూర్చారు. ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఐ.పద్మరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొండూరు బాలిశెట్టి, ఎంపిపి బండే నాగవెంకట కనకదుర్గ, జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సనకా నాగమునీశ్వరరావు, జాతీయ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతనాగబాబు, ఆ సంఘం రాష్ట్ర అడ్వయిజర్ కె.కె.వి.ప్రసాద్, రిటైర్డు ప్రిన్సిపాల్ బి.సూరారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మత్తి హరగోపాల్, ఆ సంఘం జిల్లా కార్యదర్శి వాకా నాగరాజు, గుడ్లవల్లేరు ఎంఇఒ శంకరానంద్, ఎంపిటిసి సభ్యులు జి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీలు


మాట్లాడుతున్న కాగిత వెంకట్రావు

ప్రతి ఇంటికీ కుళాయి.. ప్రతి ఊరికి వాటర్ ప్లాంట్ : కాగిత

ప్రజాశక్తి - కృత్తివెన్ను
రానున్న రోజుల్లో ప్రతి ఇంటికీ కుళాయి, ప్రతి ఊరుకు మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటుచేస్తామని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. కృత్తివెన్ను మండలంలోని పల్లెపాలెం, లక్ష్మీపురం గ్రామపంచాయతీల్లో ఆదివారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. పల్లెపాలెం గ్రామంలో బిసి హాస్టల్‌ను సందర్శించి పిల్లలకు వడ్డించే ఆహారపదార్థాలు, వసతులు గురించి ఆరా తీశారు. పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సద్వినియోగం చేసుకొని విద్యనభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. 216 జాతీయ రహదారిలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లస్థలాలు, ఇళ్లు మంజూరుచేస్తామని హామీ ఇచ్చారు. జడ్‌పిటిసి ఒడుగు తులసీరావు, ఎంపిపి వలవల సత్యనారాయణ, వైస్ ఎంపిపి తమ్ము మురళీ, ఎంపిటిసి మోకా సత్యనారాయణ, సర్పంచ్ బసవాని అశ్వాపతి, బసవాని బంగార్రాజు, కొక్కిలిగడ్డ బాపూజీ పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

తిరువూరు :ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులంతా ఐక్యంగా పనిచేయాలని ఎంపిపి గద్దె వెంకటేశ్వ రరావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ భవనంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, పాకెట్‌బుక్స్, పౌచ్, సెలవు దరఖాస్తుల బుక్స్‌ను ఆయన ఆదివారం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేస్తుందన్నారు. ఉపాధ్యా యులు కూడా ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడయితే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు డి.అపర్ణ, ఎన్.ముత్తయ్య, ఎం.శ్రీని వాస్, ఎస్.కె.బాజీ, పి.నాగేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వరరావు, ఎం.సుధాకర్, ఇ.వి.భరతకుమారి, ఎం.కమలమ్మ, ఎస్.కె. కరిముల్లా, కె.రమేష్, ఎం.నాగేశ్వరరావు, బి.కోనారావు, ఎం.రాంప్రదీప్, ఎస్.డి. ఖలీల్‌భాష, ఆర్.వినయ్‌కుమార్, డి.సర్దార్‌నాయక్, పి.వి.శరత్‌బాబు, ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కన్యాశుల్కం 125వ వార్షికోత్సవ సదస్సు

ప్రజాశక్తి - నందిగామ
సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, తెలుగు బాషా సంస్కృతి సంప్రదాయాలను వెలుగులోకి తీసుకువచ్చిన ఘనత మహాకవి గురజాడ అప్పారావుకే దక్కుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురజాడ పౌండేషన్ (యుఎస్ఎ) జిల్లా సభ్యుల ఆధ్వర్యంలో కన్యాశుల్కం 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా స్థాయిలో జాతీయ సదస్సును నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి నుంచి పలువురు వక్తలు పాల్గొన్నారు. ప్రారంభసభలో గురజాడ పౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదిర్శ షేక్ మస్తాన్‌వలీ ఆత్మీయ ఆహ్వానం పలికారు. సీనియర్ పాత్రికేయులు ఘంటా విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. గురజాడ పౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎంపిడిఓ కె.అనురాధ ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.చెంగల్వ రామలక్ష్మీ, మోడరన్ తెలుగు లెక్చరర్, గురజాడ అప్పారావు సాహిత్యం వివరించారు. మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు తోట కూర కోటేశ్వరరావు, జాషువా పౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోట రవీంధ్రనాథ్, ఎపిఎన్‌జిఒస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాజబాబు, పోతుల బాల కోటయ్య, ఉప్పులూరి దుర్గా దేవి, గురజాడ పౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు యడవల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రవికుమార్‌లు పాల్గొని ప్రసంగించారు. గురజాడ రచనలు సదస్సు నిర్వహించారు. మస్తాన్‌వలీ వందన సమర్పణ చేశారు


ప్రసాంశపత్రం అందజేస్తున్న ఎంపిడిఒ కె. అనురాధ

కార్మికులకు దుస్తులు

చల్లపల్లి: మనకోసం మనంట్రస్టులో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చల్లపల్లికి చెందిన యడ్ల రాము దుస్తులను పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం చల్లపల్లిలోని ఆయన ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో రూ.30వేల విలువ గల దుస్తులను ఎంపిపి యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు), జడ్పిటిసి పి.కృష్ణకుమారి చేతులుమీదుగా కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యడ్ల రాము కార్మికులకు దుస్తులు అందజేయటం అభినందనీయమన్నారు. ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, సర్పంచ్ కట్టా పద్మావతి, పంచాయతీ కార్యదర్శి బొల్లినేని ప్రసాద్, మనకోసం మనం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి, సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలస్వామి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అవనిగడ్డ:
అవనిగడ్డ గ్రామ పంచాయతీలో 36సంవత్సరాలపాటు పంచాయతీ సబార్డినేట్‌గా అధికారులకు, ప్రజాప్రతినిధుల ఆదేశాలను తూచాతప్పకుండా పాటిస్తూ పంచాయతీకి సేవలందించారని పలువురు కొనియాడారు. పంచాయతీ అధికారులు, సర్పంచులు ఉన్నప్పటికీ వారి ఆదేశాలను పాటించే సిబ్బంది కూడా ఎంతో అవసరమని, అటువంటి కార్యక్రమాలు నిర్వహించటంలో బాలస్వామి అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించే వారిని కొనియాడారు. ఈ సందర్భంగా బాలస్వామి దంపతులను సర్పంచ్ నలకుర్తి పృధ్వీరాజు, ఇఒ సిహెచ్. జె.రత్నారావు ఘనంగా సత్కరిం చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.సుధాకర్, ఉపసర్పంచ్ అడపా శ్రీనివాసరావు, వార్డు సభ్యులు కర్రా పెద బాలస్వామి, ఆది శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.